




# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ








| విజయవాడ | సంపుటి : 25 | సంచిక : 66 | ది. 11-6-2026 | గురువారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 25 | Issue No : 66 | Date : 11-6-2026 | Thursday | Pages : 8 | Rs.1/- |


## మోదీ సరికొత్త చరిత్ర.. రాష్ట్రపతి అభినందనలు

● వరుసగా అత్యధిక కాలం పాలించిన ప్రధానిగా మోదీ రికార్డు ● ప్రధానిగా 4,399 రోజులు పూర్తి చేసుకున్న మోదీ ● మోదీ నాయకత్వంపై ప్రజలకు ఉన్న నమ్మకానికి ఇది నిదర్శనమన్న రాష్ట్రపతి



**న్యూఢిల్లీ, జూన్ 10 (వార్తాప్రభ) :** భారత రాజకీయ చరిత్రలో సరికొత్త అధ్యాయం లిఖించబడింది. దేశ ప్రధానిగా నరేంద్ర మోదీ వరుసగా అత్యధిక కాలం పాలించిన అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకున్నారు. దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ రికార్డును అధిగమించి మోదీ ఈ ఘనత సాధించారు. 2014 మే 26న తొలిసారి బాధ్యతలు చేపట్టిన మోదీ, నేటితో (బుధవారం) ప్రధానిగా వరుసగా 4,399 రోజులు పూర్తి చేసుకున్నారు. గతంలో నెహ్రూ ఎన్నికైన ప్రధానిగా వరుసగా 4,398 రోజులు (1952 మే 13 నుండి 1964 మే 27 వరకు) పనిచేయగా.. ఇప్పుడు మోదీ ఆ రికార్డును దాటేశారు. ఈ జాబితాలో ఇందిరాగాంధీ (4,077 రోజులు) మూడో స్థానంలో ఉన్నారు. ప్రధానిగా మోదీ 12 ఏళ్లు పూర్తి చేసుకున్న ఈ చారిత్రాత్మక మైలురాయి సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. మోదీ నాయకత్వంపై దేశ ప్రజలకు ఉన్న అచంచలమైన నమ్మకానికి ఈ సుదీర్ఘ పాలనే నిదర్శనమని రాష్ట్రపతి కొనియాడారు. ఆయన హయాంలో దేశం అన్ని రంగాల్లో వేగంగా దూసుకుపోతోందని, అట్టడుగు స్థాయి ప్రజలకు సైతం సంక్షేమ ఫలాలు అందుతున్నాయని ప్రశంసించారు. ముఖ్యంగా ఆదివాసీల కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 'పీఎం-జన్మన్', 'ధర్తీ ఆబా జనజాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్' వంటి పథకాలకు తన హృదయంలో ప్రత్యేక స్థానం ఉందని ముర్ము వెల్లడించారు. ఆత్మనిర్భర్, వికసిత్ భారత్ దార్శనికతతో ప్రధాని మోదీ దేశాన్ని మరింత ముందుకు తీసుకెళ్తారని, ఆయన స్ఫూర్తిదాయక ప్రస్థానం భావితరాల్లో భారత ప్రజాస్వామ్యంపై నూతన విశ్వాసాన్ని నింపుతుందని రాష్ట్రపతి ఆశాభావం వ్యక్తం చేశారు.

## ప్రధానిగా మోదీ సరికొత్త రికార్డు..

### అభినందనగా కేంద్ర కేబినెట్ ప్రత్యేక తీర్మానం

● వరుసగా అత్యధిక కాలం ప్రధానిగా పనిచేసిన నేతగా మోదీ రికార్డు ● ఈ విషయంలో జవహర్‌లాల్ నెహ్రూ రికార్డును అధిగమించిన ప్రధాని ● ఈ ఘనతపై ఢిల్లీలోని భారత్ మండపంలో ఎన్డీయే ప్రత్యేక సమావేశం




**న్యూఢిల్లీ, జూన్ 10 (వార్తాప్రభ) :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఓ అరుదైన రికార్డును సొంతం చేసుకున్నారు. వరుసగా అత్యధిక కాలం ప్రధానిగా పనిచేసిన ఎన్నికైన నేతగా చరిత్ర సృష్టించారు. ఈ చారిత్రక ఘట్టం సందర్భంగా నేడు సమావేశమైన కేంద్ర కేబినెట్, ప్రధాని మోదీని అభినందిస్తూ ప్రత్యేక తీర్మానాన్ని ఆమోదించింది. కేబినెట్ సభ్యులంతా నిలబడి చప్పట్లతో ఆయనకు తమ గౌరవాన్ని తెలిపారు. ప్రధానిగా మోదీ 12 ఏళ్లు పూర్తి చేసుకున్నారు. ఎన్నికైన ప్రధానిగా ఆయన 4,399 రోజులు పూర్తిచేసుకుని, దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ పేరిట ఉన్న రికార్డును అధిగమించారు. 1952లో దేశంలో తొలి సార్వత్రిక ఎన్నికలు జరిగాయి. అప్పటి నుంచి నెహ్రూ ప్రధానిగా ఉన్న కాలాన్ని ఈ పోలిక కోసం పరిగణనలోకి తీసుకున్నారు. 1947 నుంచి 1952 మధ్య నెహ్రూ తాత్కాలిక ప్రభుత్వానికి నేతృత్వం వహించారు. మరోవైపు మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 14 ఏళ్లకు పైగా పదవిలో ఉన్నప్పటికీ, ఆమె పాలన నిరంతరాయంగా సాగలేదు. దీంతో వరుసగా మూడుసార్లు (2014, 2019, 2024) గెలిచి, నిరంతరాయంగా అత్యధిక కాలం ప్రధానిగా పనిచేసిన నేతగా మోదీ నిలిచారు. ఈ చారిత్రక సందర్భాన్ని, అలాగే కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం 12 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సంబరాలు జరుపుకోవడానికి ఢిల్లీలో ఎన్డీయే కీలక సమావేశం ఏర్పాటు చేసింది. ఇవాళ సాయంత్రం భారత్ మండపంలో ఈ సమావేశం జరగనుంది. ప్రధాని మోదీ సాధించిన ఈ ఘనతపై ఎన్డీయే కూడా ఒక ప్రత్యేక తీర్మానాన్ని ఆమోదించే అవకాశం ఉంది. ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీ, బీజేపీ అగ్రనేతలు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, జేపీ నడ్డా, శివరాజ్ సింగ్ చౌహాన్‌లతో పాటు ఎన్డీయే పాలిత 22 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రులు, భాగస్వామ్య పక్షాల నాయకులు హాజరుకానున్నారు. మోదీ నేతృత్వంలోని ప్రభుత్వ హయాంలో కొత్త పార్లమెంట్ భవనం, సెంట్రల్ విస్టా, కర్తవ్య పథ్, వందే భారత్ రైళ్లు, స్టాట్యూ ఆఫ్ యూనిటీ, ఐఎన్ఎస్ విక్రాంత్, కశ్మీర్ రైల్ లింక్, గంగా ఎక్స్‌ప్రెస్‌వే వంటి అనేక ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులు రూపుదిద్దుకున్నాయి. కాగా, ఎన్డీయే సమావేశంలో కూటమి సాధించిన విజయాలు, భవిష్యత్ విధాన ప్రాధాన్యతలు, రాజకీయ వ్యూహాలపై ప్రధానంగా చర్చించనున్నట్లు సమాచారం. పాలనాపరమైన కార్యక్రమాలు, అభివృద్ధి పథకాలు, రాబోయే ఎన్నికల సవాళ్లపై దృష్టి సారించనున్నారు.

## ఏపీ రాజధానిలో కీలక పరిణామం..

# అమరావతిలో రూ.1235 కోట్లతో కేంద్రం భారీ ప్రాజెక్ట

● కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల నివాసాల కోసం రూ.1235 కోట్లు కేటాయింపు ● మొత్తం 11 టవర్లలో 1504 నివాస గృహాలు నిర్మించనున్న సీపీడబ్ల్యూడీ ● పర్యావరణ హితంగా, గ్రీన్ బిల్డింగ్ ప్రమాణాలతో నిర్మాణం ● నిర్మాణ, నిర్వహణ దశల్లో స్థానికంగా భారీగా ఉపాధి అవకాశాలు



**న్యూఢిల్లీ, జూన్ 10 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో అభివృద్ధి పనుల దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన బుధవారం సమావేశమైన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ (సీసీఈఏ), అమరావతిలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కోసం భారీ నివాస సముదాయాల నిర్మాణానికి ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టు కోసం రూ.1,234.91 కోట్లను కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ ప్రాజెక్ట్ వ్యయాన్ని పూర్తిగా కేంద్ర ప్రభుత్వమే బడ్జెటరీ మద్దతు ద్వారా భరించనుంది. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో సెంట్రల్ పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ (సీపీడబ్ల్యూడీ) చేపట్టనుంది. ఇప్పటికే ప్రీ-బిడ్ కార్యకలాపాలు ప్రారంభమయ్యాయని, టెండర్ పత్రాల రూపకల్పన ప్రక్రియ పురోగతిలో ఉందని కేంద్రం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. ఆంధ్రప్రదేశ్‌లో, ముఖ్యంగా రాజధాని అమరావతిలో కేంద్రం చేపడుతున్న మొట్టమొదటి జనరల్ పూల్ రెసిడెన్షియల్ అకామడేషన్ (జీపీఆర్ఏ) ప్రాజెక్ట్ ఇదే కావడం గమనార్హం. మొత్తం 17 ఎకరాల విస్తీర్ణంలో ఈ జీపీఆర్ఏ క్యాంపస్‌ను నిర్మించనున్నారు. ఇందులో భాగంగా 11 నివాస టవర్లను ఏర్పాటు చేసి, టైప్-II నుంచి టైప్-VI వరకు వివిధ కేటగిరీలలో మొత్తం 1,504 ఫ్లాట్లను నిర్మిస్తారు. ప్రాజెక్టులో భాగంగా 1,972 కార్లు పార్క్ చేసుకునేలా బేస్‌మెంట్ పార్కింగ్ సదుపాయం కల్పిస్తారు. ఈ ప్రాజెక్టు మొత్తం నిర్మాణ విస్తీర్ణం 31.30 లక్షల చదరపు అడుగులుగా ఉంది.

**ప్రాజెక్ట్ లక్ష్యాలు.. ప్రయోజనాలు..** అమరావతిలో పనిచేస్తున్న కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులపై ఆర్థిక భారాన్ని తగ్గించి, వారికి తగిన నివాస సౌకర్యం కల్పించడమే ఈ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశం. కార్యాలయాలకు సమీపంలోనే నివాసం ఉండటం వల్ల ఉద్యోగుల నైతిక స్థైర్యం, పనితీరు మెరుగుపడతాయని ప్రభుత్వం భావిస్తోంది. ఇది ప్రభుత్వ కార్యకలాపాలు మరింత సమర్థవంతంగా సాగేందుకు దోహదపడుతుందని ప్రకటనలో వివరించారు.

**పర్యావరణ హిత నిర్మాణం.. సకల సౌకర్యాలు..** ఈ ప్రాజెక్టును పూర్తిగా పర్యావరణ హితంగా, గ్రీన్ బిల్డింగ్ ప్రమాణాలకు అనుగుణంగా నిర్మించనున్నారు. కనీసం 4-స్టార్ గ్రీహ (జీఆర్ఐహెచ్ఏ) రేటింగ్ సాధించేలా, ఇంధన సామర్థ్యం, నీటి సంరక్షణ, స్థానిక నిర్మాణ సామగ్రి వాడకం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తారు. క్యాంపస్‌లో బ్యాంకు, ఏటీఎం, పోస్టాఫీసు, కమ్యూనిటీ హాల్, ఫుడ్ కోర్ట్, షాపింగ్ కాంప్లెక్స్, గెస్ట్ హౌస్ వంటి అన్ని రకాల పౌర, సామాజిక సదుపాయాలు ఉంటాయి. అలాగే, దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా అవరోధ రహిత వాతావరణాన్ని కల్పించనున్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం వల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా భారీగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని అంచనా. నిర్మాణ దశలో ఏటా సుమారు 7 లక్షల పనిదినాలు, ప్రాజెక్టు పూర్తయ్యాక నిర్వహణ దశలో ఏటా 50,000 పనిదినాల ఉపాధి కలుగుతుందని కేంద్రం తెలిపింది.

## రాష్ట్ర అభివృద్ధిపై బీఆర్ఎస్ విషం చిమ్ముతోంది : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

● ఓటమి భయంతోనే 'ఫ్యూచర్ సిటీ'పై కుట్రలు ● తెలంగాణ బాగుపడటం బిఆర్ఎస్ నాయకులకు ఇష్టం లేదు ● ప్రపంచ దేశాలతో పోటీపడేలా మన ప్రణాళికలు ● కుట్రదారుల శాపనార్థాలను ప్రజలంతా గమనించాలి ● ఫ్యూచర్ సిటీ అథారిటీ భవన ప్రారంభోత్సవంలో ఉప ముఖ్యమంత్రి పిలుపు



**హైదరాబాద్,జూన్ 10 (వార్తాప్రభ) :** "ఓటమి చెంది, నిరాశ నిస్పృహలకు గురై, ఏదో కోల్పోయామనే భావంతో ఉన్న నాటి బీఆర్ఎస్ నాయకత్వం నేడు రాష్ట్ర అభివృద్ధిపై విషం చిమ్ముతోంది" అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కోరి కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందడం, ప్రపంచంతో పోటీ పడటం ఇష్టం లేని కొందరు కుట్రదారులు రాష్ట్రాన్ని శపిస్తున్నారని, వారి కుట్రలను ప్రజలంతా గమనించాలని ఆయన పిలుపునిచ్చారు. ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ భవనం ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డితో కలిసి పాల్గొన్న డిప్యూటీ సీఎం, అక్కడ ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ప్రసంగించారు. తెలంగాణను ప్రపంచ పటంలో అగ్రగామిగా నిలబెట్టేందుకు తమ ప్రభుత్వం అహర్నిశలు శ్రమిస్తోందని స్పష్టం చేశారు. "మా అభివృద్ధి ఏదో దేశంలోని నాలుగు రాష్ట్రాలతో పోటీ పడటానికి కాదు. జపాన్, కొరియా లాంటి ప్రపంచ దేశాలతో పోటీపడే స్థాయిలో తెలంగాణను నిలబెట్టేందుకు పునాదులు వేస్తున్నాం. ఇలాంటి శుభసందర్భంలో కొందరు రాజకీయ స్వార్థంతో ఫ్యూచర్ సిటీ రాకూడదని, అభివృద్ధి జరగకూడదని అడ్డుపడుతున్నారు. ఈ రాష్ట్రం మనది.. మనమంతా చేయి చేయి కలిపి, అడుగులో అడుగు వేసి ముందుకు నడుద్దాం" అని తెలంగాణ ప్రజానీకానికి ఆయన పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం ఈ పరిసర ప్రాంతాల్లో తీవ్ర కాలుష్యానికి కారణమయ్యే ఫార్మా సిటీని తీసుకువచ్చి, హైదరాబాద్ మహానగరాన్ని సైతం ప్రమాదంలోకి నెట్టేసిందని భట్టి విమర్శించారు. ఆనాడు కాంగ్రెస్ పక్షాన ఇచ్చిన మాట ప్రకారమే.. నేడు కాలుష్య రహిత 'గ్రీన్ ఫార్మా', 'గ్రీన్ ఎనర్జీ' వ్యవస్థలను సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తీసుకువస్తున్నట్లు ప్రకటించారు. ఆనాడు హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ నగరాలు ఎలా విలసిల్లాయో.. రాబోయే రోజుల్లో 'ఫ్యూచర్ సిటీ' యావత్ తెలంగాణ కీర్తి కిరీటంలో మకుటాయమానమైన మణిహారంగా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు.

## ఏపీఎంసి ఛైర్మన్ గా బాధ్యతల్ని చేపట్టిన డాక్టర్ నందకిషోర్



**విజయవాడ, జూన్ 10 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్(ఏపీఎంసి) ఛైర్మన్ గా డాక్టర్ నందకిషోర్ బుధవారంనాడు పదవీ బాధ్యతల్ని చేపట్టారు. విజయవాడలోని మెడికల్ కౌన్సిల్ కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. పదవీ బాధ్యతలు స్వీకరణ సందర్భంగా నందకిషోర్ మాట్లాడుతూ నేషనల్ మెడికల్ కౌన్సిల్( ఎన్ఎంసి ) మార్గదర్శకాల్ని అనుసరిస్తూ నకిలీ డాక్టర్లపై తగిన చర్యల్ని తీసుకుంటామని ఆయన అన్నారు. డాక్టర్లకి, ప్రభుత్వానికి మధ్య వారధిలా పని చేస్తానన్నారు. డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ పి.చంద్రశేఖర్, రిజిస్ట్రార్ డాక్టర్ సుధాకర్, ఏపీఎంసి సిబ్బంది పూల గుచ్ఛాలు, శాలువలతో ఛైర్మన్‌ను సత్కరించారు.

## ప్రింటింగ్ రంగానికి పారిశ్రామిక హోదా పరిశీలనలో ఉంది

● త్వరలోనే సమస్యల పరిష్కారానికి కృషి ● ఆంధ్రప్రదేశ్‌లో 50 వేల మందికి ఉపాధి మీడియాతో రాష్ట్ర మంత్రి భరత్





**విజయవాడ, జూన్ 10 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో ప్రింటింగ్ రంగానికి పారిశ్రామిక హోదా కల్పించే అంశం ప్రభుత్వం పరిశీలనలో ఉందని, దీనిపై సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి భరత్ స్పష్టం చేశారు. బుధవారం విజయవాడ క్లబ్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆఫ్ సెట్ ప్రింటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పెంట్యాల బసవయ్య అభినందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రింటింగ్ అసోసియేషన్ ప్రతినిధులు తమ సమస్యలపై మంత్రికి వినతిపత్రం అందజేశారు. అనంతరం మంత్రి భరత్ మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పారిశ్రామిక రంగానికి పెద్దపీట వేస్తోందని గుర్తుచేశారు. ఇప్పటికే ప్రింటింగ్ రంగానికి విద్యుత్ ఛార్జీలకు సంబంధించి పారిశ్రామిక హోదాను వర్తింపజేశామని, ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచి టారిఫ్ సవరణ కూడా అమలులోకి వచ్చిందని తెలిపారు. ప్రపంచంలోని పలు అభివృద్ధి చెందిన దేశాల్లో ప్రింటింగ్ రంగాన్ని 4వ లేదా 5వ అతిపెద్ద పరిశ్రమగా గుర్తిస్తూ పారిశ్రామిక హోదా కల్పించారని మంత్రి పేర్కొన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి కూడా ఈ రంగానికి పారిశ్రామిక హోదా ఇవ్వాలనే డిమాండ్ వస్తోందని, దీనిపై తాము కూడా కసరత్తు చేస్తామని హామీ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు 40 నుంచి 50 వేల మంది ఈ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారని, కాబట్టి వారి సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రింటింగ్ ప్రెస్ నిర్వాహకులు ఎప్పటికప్పుడు సరికొత్త ఆలోచనలతో, సరికొత్త కాన్సెప్ట్‌లతో ముందుకు రావాలని, పరిశోధన మరియు అభివృద్ధి (R&D)పై దృష్టి పెట్టాలని మంత్రి సూచించారు. ఆధునిక సాంకేతికతను జోడించుకున్నప్పుడే ఈ రంగంలో మరింత విజయవంతం కాగలరని ఆకాంక్షించారు. వ్యవస్థలో ఏవైనా మార్పులు రావాలంటే రాత్రికి రాత్రే సాధ్యం కాదని, విన్-విన్ పద్ధతిలో నిరంతర ఫాలో-అప్ అవసరమని మంత్రి వ్యాఖ్యానించారు. అసోసియేషన్ ప్రతినిధులు క్రమం తప్పకుండా తమతో సంప్రదింపులు జరపాలని, పరిశ్రమల శాఖ తరఫున ప్రింటింగ్ రంగానికి ఉన్న అన్ని సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు శాయశక్తులా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ముద్రణా రంగాన్ని ఒక పరిశ్రమగా గుర్తించాలని, రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటు చేసే పారిశ్రామిక పార్కుల్లో ప్రింటింగ్ పరిశ్రమల కోసం ప్రత్యేకంగా ప్లాట్లను రిజర్వ్ చేసి కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆప్ సెట్ ప్రింటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పెంట్యాల బసవయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ముద్రణా రంగానికి గతంలో ఎదురైన విద్యుత్ ఛార్జీల భారాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. గత 2011వ సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల ముద్రణా రంగాన్ని ఇండస్ట్రియల్ కేటగిరీ నుంచి కమర్షియల్ కేటగిరీలోకి మార్చారని, దీనివల్ల గత 15 సంవత్సరాలుగా తాము అత్యధికంగా కమర్షియల్ విద్యుత్ ఛార్జీలు చెల్లిస్తూ తీవ్ర ఇబ్బందులు పడ్డామని వివరించారు. అయితే, ప్రస్తుత కూటమి ప్రభుత్వ సహకారంతో ఎపిఇఆర్‌సి (ఞ్రాజు=జ) హియరింగ్‌కు హాజరై, న్యాయవాదుల ద్వారా బలమైన వాదనలు వినిపించి, ముద్రణా రంగాన్ని తిరిగి కమర్షియల్ నుంచి ఇండస్ట్రియల్ కేటగిరీలోకి మార్పించుకోగలిగామని తెలిపారు. ఇందుకు ఎంతగానో సహకరించిన మంచి ప్రభుత్వానికి, మంత్రి వర్యులకు ముద్రణా రంగ పారిశ్రామికవేత్తల తరఫున ఆయన ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా, ప్రింటింగ్ రంగాన్ని ఇప్పటివరకు కేవలం ఒక వ్యాపారంగానే చూస్తున్నారని, దీనికి పూర్తిస్థాయిలో 'పరిశ్రమ'గా గుర్తింపు ఇవ్వాలని మంత్రి టీజీ భరత్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కోశాధికారి కోలా వెంకటరమణ, సలహాదారులు మిక్కిలినేని వెంకట శివప్రసాద్, కార్యదర్శి కట్రగడ్డ మోహన్, ఆల్ ఇండియా ఫెడరేషన్ మాస్టర్ ప్రింటర్స్ అసోసియేషన్ ప్రతినిధి రవీందర్ రెడ్డి, తెలంగాణ ప్రింటర్స్ అసోసియేషన్ కార్యదర్శి వెంకట్ రెడ్డి, సభ్యులు చక్కా శివప్రసాద్ హర్షారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఉత్తర-దక్షిణ విభజన వాదం దేశానికి ప్రమాదకరమని పవన్ హెచ్చరిక

● తొలిసారిగా ఏఎన్ఐకి ఇచ్చిన పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో కీలక వ్యాఖ్యలు
● రాజ్యాంగ పదవుల్లో ఉన్నవారు ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టవద్దు
● ఏపీకి రూ.7,707 కోట్లు కేటాయించిన కేంద్రానికి ధన్యవాదాలు
● తాను తెలంగాణను ఎప్పుడూ వ్యతిరేకించలేదన్న పవన్ కల్యాణ్



**విజయవాడ,జూన్ 10 (వార్తాప్రభ) :** ఉత్తర, దక్షిణ భారతదేశాల మధ్య ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టే ధోరణులు దేశ సమగ్రతకు అత్యంత ప్రమాదకరమని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్రంగా హెచ్చరించారు. ఇలాంటి విభజనవాద ధోరణులు దేశ శ్రేయస్సుకు ఏమాత్రం శ్రేయస్కరం కావని ఆయన స్పష్టం చేశారు. తాను తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును ఎన్నడూ వ్యతిరేకించలేదని, కేవలం విభజన జరిగిన అశాస్త్రీయ విధానాన్ని మాత్రమే తప్పుబట్టానని ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. తొలిసారిగా ఆయన ఢిల్లీలో ఏఎన్ఐ వార్తాసంస్థ ఎడిటర్ స్మితా ప్రకాశ్‌తో నిర్వహించిన పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజకీయాలు, పరిపాలన, వ్యక్తిగత అంశాలతో పాటు పలు జాతీయ అంశాలపై ఆయన సుదీర్ఘంగా మాట్లాడారు. సుమారు 84 నిమిషాల పాటు సాగిన ఈ ఇంటర్వ్యూలో పవన్ మాట్లాడుతూ, రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉన్న నాయకులు ఒక ప్రాంతాన్ని మరో ప్రాంతంతో పోల్చి ప్రజల మధ్య వైషమ్యాలు పెంచడం సరికాదన్నారు. గతంలో కొందరు నేతలు తనను హైదరాబాద్ రావొద్దని అన్నారని గుర్తుచేస్తూ, అదే తర్కాన్ని పాటిస్తే రాహుల్ గాంధీ వంటి జాతీయ నాయకులను కూడా కొన్ని ప్రాంతాలకు వెళ్లవద్దని చెప్పాల్సి ఉంటుందని, ఇటువంటి సంకుచిత రాజకీయాలు దేశానికి తగవని హితవు పలికారు.

## పోసినవారిపాలెంలో అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం చేసిన కాగిత



పెడన,జూన్ 10 (వార్తాప్రభ) : పెడన నియోజకవర్గం గూడూరు మండలం పోసినవారిపాలెం గ్రామంలో పలు అభివృద్ధి పనులను శాసనసభ్యులు కాగిత కృష్ణప్రసాద్ బుధవారం ప్రాంభించారు. 43.60 లక్షలు విలువగల గ్రామ సచివాలయ భవనం 23.94 లక్షలు విలువ గల రైతు సేవ కేంద్రం భవనం ప్రారంభోత్సవం జరిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులను చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గోపి నాగబాబు కాసగాని శ్రీనివాసరావు అన్నం హరి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు...



నూజివీడు,జూన్ 10 (వార్తాప్రభ) : రావిచర్ల గ్రామంలోని స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహం వద్ద హిందూపురం ఎమ్మెల్యే, నటసింహం నందమూరి బాలకృష్ణ పుట్టినరోజు వేడుకలను అభిమానులు మరియు కార్యకర్తలు అత్యంత వైభవంగా జరుపుకున్నారు. అభిమానులు ఏర్పాటు చేసిన కేకును నూజివీడు ఏ.ఎం.సి.మాజీ చైర్మన్ కాపా శ్రీనివాసరావు స్కూల్ పిల్లలతో కలిసి కట్ చేయడం జరిగింది. అనంతరం స్కూల్ పిల్లలకు ఉచిత పుస్తక, పెన్నులు పంపిణి కార్యక్రమం జరిగింది... ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి లావు ప్రసాద్, తెలుగు పార్టీ అధ్యక్షులు లావు మురళి కృష్ణ, మాజీ గ్రామ ఉప సర్పంచ్ ముల్లంగి మోషే మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు, నందమూరి నాయకులు హాజరై ఈ కార్యక్రమం విజయవంతం చేయడం జరిగింది.

## కోనేరు వాకింగ్ ట్రాకర్ నయనానందకరం



విస్సన్నపేట,జూన్ 10 (వార్తాప్రభ) : స్థానిక మండల కేంద్రంలో వికాస్ టెక్నో రోడ్డు వద్ద ఉన్న కోనేరుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసంధానంతో 50 లక్షల రూపాయలు నిధులతో వాకింగ్ ట్రాకర్ ఫల పుష్పా ఔషధ మొక్కలతో నభూతో న భవిష్యతి అన్న చందంగా అన్ని హంగులతో ఆరోగ్యవంతమైన వాతావరణంగా తీర్చిదిద్దుతున్నట్లు ఎంపిడీవో చిన్న రాట్నాలు తెలియజేశారు. కోనేరు పరిసర ప్రాంత స్థలాలలో నివసించే పేదల గృహాల వద్ద మురుగునీరు నిలవకుండా ఉండేందుకు డ్రైనేజీలను ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపిడీవో చెప్పారు. కోనేరులో గతంలో ఉన్న వేస్ట్ వాటర్ ను తొలగించి వాటి స్థానంలో బోర్లు ద్వారా కొత్త నీరును నింపేందుకు శ్రీకారం చుట్టినట్లు ఆయన తెలియజేశారు. ప్రతి ఒక్కరూ వాకింగ్ నిర్వహించేందుకు అనవుగా సకల సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నట్లు మీడియా సమావేశంలో తెలియజేశారు.

## 473 కలశాలతో శ్రీమన్నారాయణనుడికి అభిషేకం..



కోడూరు,జూన్ 10 (వార్తాప్రభ) : అభినవ మేల్కోట'గా వెలుగొందుతున్న ఉల్లిపాలెం శ్రీమన్నారాయణ ఆలయంలో బుధవారం మహా కలశాభిషేకం వైభవంగా జరిగింది. ఆలయ రాజగోపుర కుంభ ప్రోక్షణ జరిగి 41 రోజులు పూర్తైన సందర్భంగా ఈ ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త శ్రీ త్రిదండి అష్టక్షరి జీయర్ స్వామి ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య 473 కలశాలలో పుణ్య జలాలను, సుగంధ ద్రవ్యాలు, పంచామృతాలు నింపి శ్రీమన్నారాయణ స్వామి మూల విరాట్‌కు అభిషేకం నిర్వహించారు. 2 వేల మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఏర్పాట్లను ఆలయ చైర్మన్ బూరగడ్డ హరినాథ్ బాబు, వైస్ చైర్మన్ మద్దాలి ప్రసాద్ పరివేక్షించగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ధరలు పెరిగాయి... జీతాలు పెరగలేదు

– ఉద్యోగుల ఆవేదనకు పరిష్కారం చూపాలి

● పీఆర్‌సీ -- ఐఆర్ జాప్యం: ఉద్యోగుల హక్కులపై ఆర్థిక దాడే ● వెంటనే 30% ఐఆర్ ప్రకటించాలి

● నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్

విజయవాడ,జూన్ 10 (వార్తాప్రభ) : రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు గత 3 సంవత్సరాలుగా పీఆర్‌సీ మరియు ఐఆర్ కోసం ఎదురుచూస్తున్నారని నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కరణం హరికృష్ణ, ప్రధాన కార్యదర్శి మాగంటి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. నిత్యావసర వస్తువుల ధరలు, విద్యా మరియు వైద్య ఖర్చులు గణనీయంగా పెరిగిన నేపథ్యంలో వేతన సవరణలో జాప్యం ఉద్యోగ కుటుంబాలపై తీవ్ర ఆర్థిక భారాన్ని మోపుతోందన్నారు. పీఆర్‌సీ ఆలస్యం కారణంగా ఉద్యోగులు వేతనాలతో పాటు డీఏ, పీఎఫ్, గ్రాట్యుటీ, పెన్షన్ వంటి పదవీ విరమణ ప్రయోజనాల్లో కూడా నష్టపోతున్నారని పేర్కొన్నారు. అందువల్ల రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే 30% మధ్యంతర భృతి (IR) ప్రకటించి, నూతన పీఆర్‌సీ కమిషన్‌ను నియమించి ఉద్యోగుల న్యాయమైన హక్కులను పరిరక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఉద్యోగుల సంక్షేమం, ప్రజా సేవల నాణ్యత ఒకదానికొకటి విడదీయరాని అంశాలని, "ఉద్యోగి బలంగా ఉంటేనే రాష్ట్రం బలంగా ఉంటుంది -- ఉద్యోగి సంతోషంగా ఉంటేనే ప్రజా సేవలు సమర్థవంతంగా ఉంటాయి" అని వారు పేర్కొన్నారు.

# దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపుతాం

● దివ్యాంగుల సాధికారతకు సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ కృషి ● సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్



రామచంద్రపురం,జూన్ 10 (వార్తాప్రభ) : దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అన్నివేళలా కృషి చేస్తుందని ఆ ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. రామచంద్రపురం టౌన్ హాల్‌లో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దివ్యాంగుల స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమం ప్రారంభోత్సవంలో ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం పాల్గొని మాట్లాడుతూ దివ్యాంగులు సమాజంలో ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు నైపుణ్యాభివృద్ధి శిక్షణలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు లేదా ఇతర అవకాశాల కోసం మాత్రమే ఎదురుచూడకుండా, స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదగాలని సూచించారు. సరైన శిక్షణ, మార్గదర్శకత్వం మరియు ప్రోత్సాహం ఉంటే దివ్యాంగులు కూడా అన్ని రంగాల్లో ప్రతిభ కనబరిచి విజయాలను సాధించగలరని పేర్కొన్నారు. సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఎల్లప్పుడూ సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తుందని, ముఖ్యంగా దివ్యాంగుల సంక్షేమం, విద్య, ఉపాధి అవకాశాల కల్పన కోసం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. ఈ శిక్షణ ద్వారా పాల్గొనే దివ్యాంగులు వివిధ రంగాల్లో ఉపాధి అవకాశాలను పొందడంతో పాటు, చిన్న స్థాయి వ్యాపారాలు ప్రారంభించి స్వావలంబన సాధించగలరనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఏడు రోజుల పాటు నిర్వహించనున్న ఈ శిక్షణలో SWAT అనాలిసిస్, ఫైనల్ థెరపీ, సాఫ్ట్ థెరపీ, ఎ×వీ బ్లిస్ట్ థెరపీ, వ్యాపార నిర్వహణలో మెళకువలు, వ్యక్తిత్వ వికాసం మరియు ఆత్మవిశ్వాస పెంపు అంశాలపై నిపుణులు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. దివ్యాంగుల అభ్యున్నతే సమాజ అభివృద్ధికి పునాది అని, వారి జీవితాల్లో సానుకూల మార్పు తీసుకురావడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు ఉండవల్లి శివ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ట నాగేశ్వరరావు, తెలుగు యువత పట్టణ అధ్యక్షుడు కుదుపూడి ఫణి తేజ, ఏసుదాసు,దివ్యాంగుల సంక్షేమ సంఘం నాయకులు, పలువురు దివ్యాంగులు, వారి కుటుంబ సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొని ఫౌండేషన్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను అభినందించారు.

# హనుమాన్ జంక్షన్ మానవత స్వచ్ఛంద సేవా సంస్థకు ప్రిజర్ బాక్స్ బహూకరించిన నక్కా గాంధీ



హనుమాన్ జంక్షన్,జూన్ 10 (వార్తాప్రభ) : హనుమాన్ జంక్షన్ మానవతా కార్యాలయంలో బాపులపాడు మాజీ సర్పంచ్ నక్కా పాండురంగారావు జ్ఞాపకార్థం కుమారుడు నక్కా గాంధీ 75,000 వేల రూపాయల విలువచేసే ఫ్రీజర్ బాక్స్ ను అధ్యక్షులు బాణాల నరసింహారావు, చైర్మన్ మారుబోయిన కోటేశ్వరరావుకు బుధవారం ఉదయం అందజేశారు. ఈ సందర్భంగా నక్కా పాండురంగారావు చేసిన సేవలను పలువురు కొనియాడారు. ఫ్రీజర్ బాక్స్ ను అందించినందుకు మానవత చైర్మన్ మారుబోయిన కోటేశ్వరరావు దాతకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ గంటా సత్యనారాయణ, ట్రెజరర్ గంటా ఇందిరాదేవి, డైరెక్టర్లు కొట్నాని రామచంద్రరావు, వడ్డి రాజేశ్వరరావు,సలాం, వేగిరెడ్డి సూర్యనారాయణ, కూరెళ్ల సుబ్బాచారి, నారగాని కొండలరావు, కార్యవర్గ సభ్యులు చోడే లక్ష్మణరావు, నరహరశెట్టి శ్రీధర్, దయాల ప్రభాకర్ రావు, నక్కా నెహ్రూ,నక్కా బాబు, మనుమడు నక్కా చైతన్య, వీరమాచినేని నాగయ్య, పీ వి చలం,,వడ్డి రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాత నక్కా గాంధీ ని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

# రుయా ఆసుపత్రికి రూ.60 వేల విలువైన వీల్‌చైర్ల విరాళం



తిరుపతి,జూన్ 10 (వార్తాప్రభ) : తిరుపతిలోని రుయా ఆసుపత్రి రోగుల సౌకర్యార్థం తిరుపతి వాస్తవ్యులు పి. పద్మనాభయ్య తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థంగా సుమారు రూ.60 వేల విలువైన వీల్‌చైర్లను విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమం రుయా ఆసుపత్రి అదనపు వైద్య విద్య సంచాలకులు మరియు సూపరింటెండెంట్ డాక్టర్ బి. మనోహర్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించబడింది. ఈ సందర్భంగా డాక్టర్ బి. మనోహర్ మాట్లాడుతూ, ఆసుపత్రికి వచ్చే పేద రోగులకు వీల్‌చైర్లు ఎంతో ఉపయోగపడతాయని, దాతృత్వంతో ముందుకొచ్చిన పి. పద్మనాభయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. పి. పద్మనాభయ్య మాట్లాడుతూ, తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థంగా సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. రుయా ఆసుపత్రిలో పేద రోగులకు అవసరమైన సదుపాయాల కోసం ఎప్పటికప్పుడు సహకరిస్తానని, ఆసుపత్రి యాజమాన్యం అవసరాలను తెలియజేస్తే వెంటనే స్పందిస్తానని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రుయా ఆసుపత్రి కంటి విభాగాధిపతి డాక్టర్ చలపతి రెడ్డి, డాక్టర్ సుబ్బారావు, డాక్టర్ హరికృష్ణ, ఆసుపత్రి అడ్మిన్ ఆఫీసర్ కనక నర్సారెడ్డి, యోగా అభినందన్, ఎస్వీ వైద్య కళాశాల పీఆర్వో వీర కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# తిరువూరు వెంకటేశ్వర స్వామి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి నాయకులు



తిరువూరు,జూన్ 10 (వార్తాప్రభ) : భారతదేశ ప్రధానిగా మోదీ పన్నెండు సంవత్సరాలు పరిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ ఆదేశాల మేరకు ఈ రోజు తిరువూరు వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తిరువూరు నియోజకవర్గ కన్వీనర్ పెనుగొండ రామచంద్రరావు సారధ్యంలో వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఆలయ కమిటీ మెంబరు నాళ్ళ సీతా కుమారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గాఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షురాలు పోలే శాంతి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విస్సన్నపేట మండల అధ్యక్షులు గంగిశెట్టి మధు, ఏ కొండూరు మండల అధ్యక్షులు కంకట శ్రీనివాసరావు, తిరువూరు ఏఎంసీ డైరెక్టర్ అబ్బినేని చంద్రశేఖర్, తిరువూరు శివాలయం కమిటీ మెంబర్ సపావట్ జమున, ఎన్టీఆర్ జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి నాగ సురేంద్రనాథ్, జిల్లా ఓబీసీ నాయకులు పిల్లి యలమందరావు, ఎస్సీ మోర్చా ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు తోకల శంకర్, మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి దాడి రాధా, ఎస్టి మోర్చా నాయకులు బాణావతు గాంధీ, గంపలగూడెం మండల నాయకులు కనపర్తి గోపాలకృష్ణ, పగడాల శంకర్, తిరువూరు బిజెపి నాయకులు కట్టికోల రామచంద్రరావు, బిజెపి తిరువూరు పట్టణ మాజీ అధ్యక్షులు ఎస్ ఎం సి చైర్మన్ వెంపాటి అబ్రహం మణిరత్నం, జిల్లా మైనారిటీ మోర్చా నాయకులు తాజుద్దీన్, నియోజకవర్గ బిజెపి నాయకులు పెనుగొండ ఉదయలక్ష్మి,, గుడిపూడి నాగమల్లేశ్వరరావు, నాళ్ల మౌనిక, నాళ్లవెంకట సత్యనారాయణ (చిన్నబ్బాయి) తదితరులు పాల్గొన్నారు.

# రుయా ఆసుపత్రి చర్మ విభాగానికి ఆధునిక కార్బన్ డై ఆక్సైడ్ లేజర్ యంత్రం



తిరుపతి,జూన్ 10 (వార్తాప్రభ) : తిరుపతిలోని ఎస్వీ వైద్య కళాశాల, రుయా ఆసుపత్రి చర్మవ్యాధుల విభాగానికి ఆధునిక ఫ్రాక్షనల్ కార్బన్ డై ఆక్సైడ్ లేజర్ యంత్రాన్ని కొనుగోలు చేశారు. రుయా ఆసుపత్రి చర్మ విభాగం విజయవంతంగా నిర్వహించిన ఏపీ క్యూటికాన్--2025 మహాసభ ద్వారా సమకూరిన నిధులతో ఈ అత్యాధునిక పరికరాన్ని అందుబాటులోకి తీసుకువచ్చారు. ఎస్వీ వైద్య కళాశాల అదనపు వైద్య విద్య సంచాలకులు మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ జి. రవి ప్రభు, రుయా ఆసుపత్రి అదనపు వైద్య విద్య సంచాలకులు మరియు సూపరింటెండెంట్ డాక్టర్ బి. మనోహర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా డెర్మటాలజీ, వెనీరియాలజీ & లెప్రసీ విభాగాధిపతి డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ, చర్మ సంబంధిత పలు వ్యాధుల నిర్ధారణ, చికిత్సలో ఈ కార్బన్ డై ఆక్సైడ్ లేజర్ యంత్రం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ముఖ్యంగా పులిపిర్లు, చర్మంపై గుంతలు పడటం, మెడ చుట్టూ ఏర్పడే చర్మ సమస్యలు, మచ్చలు తదితర వ్యాధులకు అత్యాధునిక విధానంలో చికిత్స అందించవచ్చని వివరించారు. ఈ యంత్రం ద్వారా పేద రోగులకు నాణ్యమైన, సమర్థవంతమైన మరియు ఆధునిక వైద్య సేవలు అందుబాటులోకి రావడంతో పాటు చికిత్స ఫలితాలు మరింత మెరుగ్గా ఉంటాయని వైద్యులు పేర్కొన్నారు. రోగుల అవసరాలకు అనుగుణంగా ఇలాంటి అత్యాధునిక పరికరాల ఏర్పాటు ఎంతో అవసరమని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎస్వీ వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ డి.ఎస్.ఎన్. మూర్తి, నర్సింగ్ సూపరింటెండెంట్ లలిత కుమారి, పీజీ, యూజీ వైద్య విద్యార్థులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి లేని ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ.



కాకినాడ,జూన్ 10 (వార్తాప్రభ) : జిల్లాలో అనుమతి లేకుండా నడుస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, ప్రైవేట్ పాఠశాలలో పుస్తకాలు స్టేషనరీ అమ్మకాలను నిలిపివేయాలని పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ జిల్లా విద్యాశాఖాధికారికి ఎస్ఎఫ్ఐ జిల్లా బృందం వినతిపత్రం ఇవ్వడం జరిగింది . ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సిహెచ్ లోవరాజు, ఎం గంగా సూరిబాబు మాట్లాడుతూ అనుమతి లేకుండా నడుస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని. నిబంధనకు విరుద్ధంగా పాఠ్య పుస్తకాలు, స్టేషనరీ, యూనిఫామ్ అమ్ముతున్న ప్రైవేట్ పాఠశాలలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 2026-27 విద్యాసంస్థల్లో ప్రభుత్వ నిబంధన అనుగుణంగా పాఠశాల సెలవులు, సమయం పాటించేలా ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు, ప్రభుత్వ పాఠశాలల్లో పాఠ్య పుస్తకాలు, స్టేషనరీ సకాలంలో విద్యార్థులకు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి సత్యం పగడాల తదితరులు పాల్గొన్నారు

## రెడ్ క్రాస్ కాన్సర్ బ్లాక్ నిర్మాణాన్ని సందర్శించిన కలెక్టర్



కాకినాడ,జూన్ 10 (వార్తాప్రభ) : కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి ద్వారా సామాన్యులకు అత్యాధునిక కాన్సర్ వైద్యాన్ని అందించే లక్ష్యంతో గత సంవత్సరం ఆగస్టు 15వ తేదీన ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా శంఖుస్థాపన జరిగి, ప్రభుత్వ ఐటిఐ వెనుక నిర్మితమవుతున్న రెడ్ క్రాస్ కాన్సర్ బ్లాక్ ను జిల్లా కలెక్టర్ ఎం. ఎన్. హరేంధిర ప్రసాద్ బుధవారం సందర్శించారు. కాన్సర్ వైద్యానికి అవసరమయిన బంకర్లు,ఇతర సదుపాయాల నిర్మాణాలను కలెక్టరు పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ ఇంతటి అధునాతనమైన ప్రజలకు ఎంతో అవసరమయిన కాన్సర్ హాస్పిటల్ జిల్లాలో నిర్మించడం గర్వకారణమని పేర్కోన్నారు. ఈ నిర్మాణానికి ముందుకు వచ్చిన రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ వై డి. రామా రావును, ఆయన బృందాన్ని కలెక్టర్ అభినందించారు. చైర్మన్ వై డి రామా రావు మాట్లాడుతూ ఇప్పటివరకు రూ.4 కోట్లు నిర్మాణపు పనులుకు ఖర్చు కాగా రూ.2 కోట్లు విరాళాలు స్వచ్చందంగా అందాయని , ఈ నిర్మాణం త్వరలోనే పూర్తి అవుతుందని పూర్తి అయిన వెంటనే ప్రజలకు కాన్సర్ హాస్పిటల్ సేవలు అందుబాటులోకి వస్తాయని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి ఇన్ ఛార్జి సూపరింటెండెంట్, కాన్సర్ వైద్య నిపుణులు డా .శ్రీనివాసన్, ఇంజినీర్లు ఎస్ వి.ఎం. చంద్ర శేఖర్, ఎన్ వివిఆర్ కె. ప్రసాద్ బాబు పాల్గొన్నారు.

## హిందూ స్మశాన వాటిక రహదారి కొరకు విజ్ఞప్తి



విస్సన్నపేట,జూన్ 10 (వార్తాప్రభ) : స్థానిక మండలంలో కొర్లమండ గ్రామంలోని ఎర్రకుంట చెరువు పొలిమేరలో బీసీ కుటుంబాలు ఉపయోగించుకున్నట్టు ఉన్న స్మశాన వాటికకు ఆక్రమణలో ఉన్న రహదారిని విడగొట్టి సౌకర్యం కల్పించాలని మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి కి మండల టిడిపి పార్టీ అధ్యక్షులు రాయల సుబ్బారావు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో కొర్లమండ టిడిపి సీనియర్ నాయ కులు కే రాజా మాట్లాడుతూ రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో రహదారి విడగొట్టి అందిస్తే తాము రోడ్డు ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. మలెం పల్లి వెంకటేశ్వరరావు, తుమ్మల పల్లి అనిల్ దక్కలు పాల్గొన్నారు

## ఓం సాయిరాం వసతి గృహంలో అన్నదానం నిర్వహించిన మయూరి శ్యామ్ దంపతులు



గూడూరు,జూన్ 10 (వార్తాప్రభ) : శ్రీ కృష్ణ సేవా సమితి ఫౌండర్ చైర్మన్ మరియు లివివన్ దాన్ డోనార్ (అవయవ దానం డోనార్ ) డాక్టర్ శ్యామసుందరరావు (మయూరి శ్యామ్ యాదవ్) దాతృతమ్ తో గుడూరు పట్టణం గమళ్ళపాలెంలో ఉన్న ఓం సాయిరాం వసతి గృహంలోని నిరాశ్రయలకు నెలలో ఒకరోజు క్రమం తప్పకుండా జరిగే అన్నదాన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ మీరందరూ వృద్దులు కనుక ఎండ తీవ్రతగా ఉన్న కారణంగా మీ ఆరోగ్య విషయాలలో తగు జాగ్రత్తలు తీసుకుంటూ డాక్టర్స్ సలహాలు పాటించి ఆందోళన చెందకుండా ధైర్యంగా ఉండి మీ జీవితాన్ని ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. తను చేయు సేవా కార్యక్రమాలకు ఆ దేవ దేవుడు శ్రీ కృష్ణ పరమాత్ముడు ఆశీస్సులు, తన తల్లిదండ్రులు దివంగత బండి కృష్ణయ్య , బండి వనమ్మ ల దీవెనలుతో పాటు మయూరి స్వీట్స్ మరియు వనజా కృష్ణ కళ్యాణ మండపం సహాయ సహకారాలతో నిర్వహించడం జరుగుతున్నదని మయూరి శ్యామ్ యాదవ్ చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మయూరి శ్యామ్ యాదవ్ తను చేయు సేవా కార్యక్రమాలకు పూర్తి సహకారం అందిస్తున్న వారి సతీమణి మహేశ్వరి, పలువురు వృద్దులు మరియు కేర్ టేకర్ కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ రిజిస్ట్రేషన్

● తిరువూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో మాయాజాలం.

● అక్రమ సర్టిఫికెట్లతో రిజిస్ట్రేషన్ కలకలం..




తిరువూరు,జూన్ 10 (వార్తాప్రభ) : ఇటీవల కాలంలో ఫేక్ రిజిస్ట్రేషనల్లతో సస్పెండ్ అయినఅధికారులు..జరుగుతున్న పరిణామాలతో ఆందోళన చెందుతున్న భూ యజమానులు.. నెక్కలపూడి శ్రీనివాసరావు కు చెందిన కొంతభూమిని అక్రమ కాగితాలు సృష్టించి రిజిస్ట్రేషన్ చేశారని పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేసిన బాధితులు శ్రీనివాసరావు 2006లో పర్మినెంట్ ఇంజక్షన్ ఆర్డర్ స్టేటస్-కో ఇచ్చిన తిరువూరు కోర్ట్.. 18-09బి2025 న వీఆర్వో, ఎమ్మార్వో ద్వారా పొందిన అక్రమ సర్టిఫికెట్లతో డాక్యుమెంట్ రైటర్ సహకారంతో రిజిస్ట్రేషన్ చేసిన రిజిస్ట్రార్ చాముండేశ్వరి. తమభూమిని మరొకరి పేరుపై అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసిన రెవిన్యూ అధికారులు, దస్తావేజులేఖరి, సబ్ రిజిస్ట్రార్ పై చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన భూమి యజమాని ఎన్. శ్రీనివాసరావు..

# బీ కేర్ ఫుల్ పుట్ట మధు!!

- రాజకీయ భిక్ష పెట్టిన నాయకుడిపైనే విమర్శలా?
- శ్రీధర్ బాబుపై నిరాధార ఆరోపణలు మానుకో
- మంథని ప్రజల తీర్పు మరిచావా పుట్ట మధు..?
- టీపీసీసీ సెక్రెటరీ పెద్దెల్లి ప్రకాష్



**పెద్దపల్లి/గోదావరిఖని: జూన్ 10 (వార్తాప్రభ ప్రతినిధి)** గోదావరిఖనిలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు చేసిన వ్యాఖ్యలపై టీపీసీసీ సెక్రెటరీ, న్యాయవాది పెద్దెల్లి ప్రకాష్ తీవ్ర స్థాయిలో స్పందించారు. తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకున్న నాయకుడని, అలాంటి నాయకుడిపై నిరాధార ఆరోపణలు చేయడం బాధ్యతారాహిత్యమని మండిపడ్డారు. మంథని అభివృద్ధికి, ప్రజాసేవకు జీవితాన్ని అంకితం చేసిన శ్రీధర్ బాబుని విమర్శించే నైతిక హక్కు పుట్ట మధుకు లేదన్నారు. రాజకీయంగా ఎదగడానికి అవకాశం కల్పించిన నాయకుడిపైనే విమర్శలు చేయడం కృతఘ్నతకు నిదర్శనమని వ్యాఖ్యానించారు. ప్రజలు పలుమార్లు తిరస్కరించినా పుట్ట మధు తన రాజకీయ ధోరణిని మార్చుకోలేదని, కేవలం ప్రచారం కోసమే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు. గుండాయిజం, విద్వేష రాజకీయాలకు ప్రతీకగా నిలిచిన వ్యక్తి అభివృద్ధి గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. గోదావరిఖనిలో జరిగిన ఘటనకు మంత్రి శ్రీధర్ బాబుకు ఎలాంటి సంబంధం లేదని, చట్టం తన పని తాను చేసుకుంటుందని స్పష్టం చేశారు. రాష్ట్ర అభివృద్ధిలో శ్రీధర్ బాబు పాత్రను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం ప్రశంసించారని గుర్తుచేశారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి వ్యక్తిగత విమర్శలు, అసత్య ఆరోపణలు కొనసాగిస్తే ప్రజలే తగిన సమాధానం చెబుతారని పెద్దెల్లి ప్రకాష్ హెచ్చరించారు.

# వికసిత్ భారత్ లో తెలంగాణ ముందుండాలి

**మోదీ ప్రభుత్వం 12 సం.పూర్తి చేసుకున్న సందర్భంగా బి.జె.పి.నేత రవికుమార్ యాదవ్ ప్రత్యేక పూజలు**



. **శేరిలింగంపల్లి,జూన్ 9 (వార్తాప్రభ):** ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శేరిలింగంపల్లిలో బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, హనుమాన్ చాలీసా పఠనం నిర్వహించారు. గంగారం హనుమాన్ ఆలయం,హుడా కాలనీ శివాలయంలో జరిగిన కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి,శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి ఎం. రవికుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోదీ పాలనలో దేశం అభివృద్ధి,సంక్షేమం, మౌలిక సదుపాయాల రంగాల్లో విశేష పురోగతి సాధించిందన్నారు. రైతులు, పేదలు, మహిళలు,యువత సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేసిందని పేర్కొన్నారు. వికసిత్ భారత్ లక్ష్య సాధనలో తెలంగాణ కూడా ముందుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిల్డర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించండి.

**విద్యుత్ సి.ఎం.డి.కి తెలంగాణ బిల్డర్స్ ఫెడరేషన్ ప్రతినిధుల వినతి**



**శేరిలింగంపల్లి,జూన్ 10 (వార్తాప్రభ):** విద్యుత్ శాఖ కొత్త సంస్కరణల వల్ల బిల్డర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ బిల్డర్స్ ఫెడరేషన్ ప్రతినిధులు టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి.పటేల్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. బిల్డింగ్‌లు పూర్తయిన తర్వాత ట్రాన్స్‌ఫార్మర్లు, మీటర్ల కేటాయింపులో జాప్యం,అండర్‌గ్రౌండ్ కేబుల్ వ్యవస్థ వల్ల ఎదురవుతున్న ఇబ్బందులు, కమర్షియల్ మీటర్లను డొమెస్టిక్ మీటర్లుగా మార్చడంలో ఉన్న సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. గతంలో మాదిరిగా ప్రైవేటుగా ట్రాన్స్‌ఫార్మర్లు, పోల్స్, కండక్టర్లు ఏర్పాటు చేసుకునే అవకాశాన్ని కల్పించాలని కోరారు. వినతిపై స్పందించిన సీఎండీ జితేష్ వి.పటేల్ బిల్డర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించి త్వరలోనే పరిష్కార మార్గాలు చూపుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బిల్డర్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు సి.ప్రభాకర్ రావుతో పాటు పలువురు కార్యనిర్వాహక సభ్యులు పాల్గొన్నారు.

# చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ



**మల్కాజిగిరి :జూన్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పిట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సఫిల్ గూడా చౌరస్తాలో రెండు నెలలుగా చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం ఇవాళటితో ముగిసింది. ముఖ్యఅతిథిగా మైనంపల్లి శివాంక్ హాజరయ్యారు.

# శ్రమజీవుల పక్షపాతి మంత్రి వివేక్..!!

**● ఏడాది పాలనలో 'చారిత్రాత్మక' మైలురాయి ● స్వేదానికి దక్కిన గౌరవం ● శ్రమజీవుల బతుకుల్లో కొత్త వెలుగులు ● తెలంగాణ ప్రగతి చక్రాల్లో 'కనీస వేతన' విప్లవం ● కష్టం విలువ తెలిసిన కార్మిక నేతకు అక్షర నీరాజనం**




**పెద్దపల్లి/గోదావరిఖని, జూన్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పొద్దున లేచింది మొదలు రాత్రి పడుకునే వరకు.. ఒంటిని నమ్ముకుని, రెక్కల కష్టాన్ని నమ్ముకుని బతికే శ్రమజీవి ముఖంలో ఆనందం కనిపిస్తే ఆ కిక్కే వేరు. ఫ్యాక్టరీలో తిరిగే చక్రాల వెనుక, ఆకాశాన్ని తాకే భవనాల పునాదుల వెనుక, సూదితో బట్టలు కుట్టే చేతుల వెనుక.. ఉన్నది కేవలం చెమట చుక్కలు మాత్రమే కాదు, వారి కుటుంబాల ఆశలు కూడా. సరిగ్గా 12 ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఆ ఆశలకు, ఆకలి కేకలకు ఇప్పుడు ఒక చారిత్రాత్మక ముగింపు లభించింది. తెలంగాణ కార్మిక శాఖ మంత్రి వివేక్ నేతృత్వంలో.. ఒక సంవత్సరం విజయవంతమైన పాలన ముగిసిన సందర్భంగా, రాష్ట్రంలోని కోట్లాది మంది కార్మికుల జీవితాల్లో సరికొత్త అధ్యాయం మొదలైంది.

**12 ఏళ్ల నిరీక్షణకు తెర.. చారిత్రాత్మక కనీస వేతనాల సవరణ!!** ఒకటి కాదు, రెండు కాదు.. ఏకంగా పుష్కర కాలం పాటు కార్మికుల కనీస వేతనాలు అప్డేట్ కాకుండా నిలిచిపోయాయి. పెరిగిన ధరలు, పెరిగిన కడుపు కోతలు తప్ప ఆదాయం పెరగని పరిస్థితి. కానీ, శ్రమకు గౌరవం ఇవ్వాలనే సంకల్పంతో తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఇప్పుడు 1.11 కోట్ల మంది కార్మికుల ఇళ్లల్లో దీపావళి తెచ్చింది. కార్మికుల నైపుణ్యాన్ని బట్టి పెరిగిన వేతనాల వివరాలు చూస్తే.. ఏ ఒక్కరినీ ప్రభుత్వం వదిలిపెట్టలేదని స్పష్టమవుతోంది: కార్మికుల కనీస వేతనాల పెంపులో భాగంగా నైపుణ్యం లేని కార్మికుల వేతనం రూ12,750 నుంచి రూ16,000కు పెరిగి రూ3,250 అదనంగా లభించనుంది. అర్ధనైపుణ్య కార్మికుల వేతనం రూ13,152 నుంచి రూ17,000కు పెరిగి రూ3,848 మేర పెరుగుదల నమోదైంది. నైపుణ్య కార్మికుల వేతనం రూ14,157 నుంచి రూ18,500కు పెరిగి రూ4,343 అదనంగా అందనుంది. అలాగే అత్యున్నత నైపుణ్య కార్మికుల వేతనం రూ15,184 నుంచి రూ20,000కు పెరిగి రూ4,816 మేర పెరుగుదల కలిగింది. ఈ వేతనాల పెంపు ద్వారా అన్ని వర్గాల కార్మికులకు గణనీయమైన ఆర్థిక ప్రయోజనం చేకూరనుంది.

**నెలకు రూ4,816.. ఏడాదికి రూ57,792 అదనపు భరోసా!!** ఈ పెంపు కేవలం నంబర్లు మాత్రమే కాదు.. ఒక తండ్రి తన బిడ్డకు కొనిచ్చే మంచి బట్టలు, ఒక తల్లి తన పిల్లల చదువుల కోసం దాచుకునే రూపాయి. గరిష్టంగా నెలకు రూ4,816 అదనపు ఆదాయం అందుతుంటే, సంవత్సరానికి అది రూ57,792 అవుతుంది. ఈ మొత్తం ఒక మధ్యతరగతి లేదా పేద కార్మిక కుటుంబానికి ఎంతటి కొండంత అండ అనేది మాటల్లో చెప్పలేము. శ్రమకు గౌరవం... తెలంగాణకు ప్రగతి..." అవును, ఏ రాష్ట్రంలో అయితే కార్మికుడు సంతోషంగా ఉంటాడో, ఆ రాష్ట్రం ప్రగతి పథంలో దూసుకుపోతుంది. మంత్రి వివేక్ ఒక సంవత్సరం పదవీ కాలం పూర్తయిన తరుణంలో, కార్మికుల హృదయపూర్వక ఆశీస్సులు ఆయనకు అందుతున్నాయి. ఈ కనీస వేతనాల సవరణ తెలంగాణ పారిశ్రామిక, కార్మిక రంగాల్లో ఒక కొత్త శకానికి నాంది పలికింది. చెమట చిందించే చేతులకు నమ్మకాన్ని, వారి కుటుంబాలకు ఆర్థిక భద్రతను కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం ముందడుగు వేస్తోంది. కష్టం విలువ తెలిసిన కార్మిక నేతగా మంత్రి వివేక్ వెంకటస్వామి కార్మికుల నీరాజనాలు అందుకుంటున్నారు.

గడ్డం సంతోష్ రాజ్

# సిటిజన్-ఫస్ట్ పాలన!!

**● అర్హులందరికీ సంక్షేమ ఫలాలు ● "స్మార్ట్ విజన్"తో మౌలిక వసతుల కల్పన ● ప్రతి దరఖాస్తుకూ న్యాయం ● పారదర్శక పాలనకు శ్రీకారం ● దళారీలు లేని పాలన.. అర్హులకే అగ్రాసనం ● ప్రభుత్వ విప్ విజయ రమణరావు**



**పెద్దపల్లి/గోదావరిఖని: జూన్ 10 (వార్తాప్రభ ప్రతినిధి)** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల సుదీర్ఘ కార్యాచరణలో భాగంగా బుధవారం సుల్తానాబాద్ పట్టణ ముఖచిత్రాన్ని మార్చేందుకు అడుగులు వేస్తూ, 1, 13, 14, 15 వార్డుల సంయుక్త సభా ప్రాంగణానికి విచ్చేసిన చింతకుంట విజయ రమణరావు స్థానిక ప్రజల కళ్లలో ఆశలను, గుండెల్లోని నమ్మకాన్ని చూసి చలించిపోతూ భావోద్వేగ భరితంగా ప్రసంగించారు. "ఈ మట్టి, ఈ వీధులు, ఇక్కడి ప్రతి ఇల్లూ నా కుటుంబమేనని, మీ కష్టసుఖాల్లో తోడుండేందుకే మీ ముందుకు వచ్చానని" ఆయన సెంటిమెంట్‌ను ఒలకబోస్తూ పలికిన మాటలు సభికుల హృదయాలను హత్తుకున్నాయి. ఒక ఆధునిక దార్శనికుడిలా ఆలోచిస్తూ కేవలం హామీలకే పరిమితం కాకుండా, రాబోయే రోజుల్లో డిజిటల్ మౌలిక వసతులు, స్మార్ట్ డ్రైనేజీ వ్యవస్థలు, మెరుగైన వీధి దీపాల నిర్వహణతో ఈ వార్డులను మోడల్ కాలనీలుగా తీర్చిదిద్దుతామని టెక్-శావీ శైలిలో భరోసానిచ్చారు. గత పాలకుల అలసత్వాన్ని సున్నితంగా విమర్శిస్తూనే, "ప్రజా పాలన అంటే ఆఫీసుల్లో కూర్చోవడం కాదు, ప్రతి ఇంటా ప్రగతి వెలుగులు నింపడమే" అని సరికొత్త పంథాలో డెవలప్‌మెంట్ రోడ్‌మ్యాప్‌ను వివరించారు. ఈ 99 రోజుల యాక్షన్ ప్లాన్ అనేది సుల్తానాబాద్ పట్టణ విప్లవాత్మక మార్పునకు ఒక ఆరంభం మాత్రమేనని, ప్రతి వార్డు సమస్యను పక్కా ప్లానింగ్‌తో, అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. ఎమోషనల్ కనెక్ట్‌తో సభను మంత్రముగ్ధులను చేస్తూనే, రేపటి తరం సుల్తానాబాద్ భవిష్యత్తు కోసం తానెప్పుడూ ఒక అడుగు ముందే ఉంటానని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందేలా పారదర్శకమైన 'సిటిజన్-ఫస్ట్' పాలనను అందిస్తానని యువ నాయకుడి మార్కుతో సవాల్ చేస్తూ ప్రసంగాన్ని ముగించారు విజయ రమణరావు.

# మానవత్వం రూపమై... పేద కుటుంబానికి చేయూతై!!

**● కన్నీటి వేళ.. కొండంత అండ ● ఆత్మహత్య చేసుకున్న శివకుమార్ కుటుంబానికి 10వేల సాయం ● అందజేసిన బీఆర్ఎస్ నేత వ్యాల్ల హరీష్ రెడ్డి**




**పెద్దపల్లి/గోదావరిఖని: జూన్ 10 (వార్తాప్రభ ప్రతినిధి)** ఆపదలో ఉన్నామన్న ఆర్తనాదం వింటే చాలు, నేనున్నానంటూ ముందుకొచ్చే కరుణామయుడు, నిస్సహాయుల కన్నీళ్లు తుడిచే ఆపద్బాంధవుడు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి అని మాతంగి కాలనీ వేదికగా మరోసారి నిరూపితమైంది. ఆర్థిక ఇబ్బందుల సుడిగుండంలో చిక్కుకుని, తట్టుకోలేక గత నెల 30న ఆత్మహత్యకు పాల్పడిన సింహరాజు శివకుమార్ కుటుంబం రోడ్డున పడిన వేళ, ఆ నిరుపేద కుటుంబానికి కొండంత అండగా నిలిచారు హరీష్ రెడ్డి. శివకుమార్ పెద్దకర్మ సందర్భంగా మాతంగి కాలనీ యువత నేతృత్వంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ఫాలోవర్స్ ను పంపించి, బాధిత కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని నూరిపోస్తూ రూ. 10,000ల తక్షణ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఒక సంక్షోభ సమయంలో, ఆ నిస్సహాయ కుటుంబానికి ఈ సాయం ఒక ఆశాకిరణంలా మారిందని, కష్టకాలంలో తమను ఆదుకున్న హరీష్ రెడ్డికి ఆ కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమవుతూ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. కేవలం రాజకీయాలకే పరిమితం కాకుండా, నిత్యం ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ, ఆర్తుల ఆకలి తీరుస్తూ, అర్హులకు ఆర్థిక సహాయం అందించడమే ధ్యేయంగా పెట్టుకున్న హరీష్ రెడ్డి సేవా దృక్పథం స్థానికులను ఎంతగానో ఆకట్టుకుంది. ఆయనది కేవలం సహాయం చేసే హస్తం కాదు, సమాజాన్ని ప్రేమించే గొప్ప హృదయమని, ఇలాంటి నాయకుడు ప్రజల మధ్య ఉండటం ఈ ప్రాంత ప్రజల అదృష్టమని స్థానికులు కొనియాడారు. ఈ మానవతా కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధులు కంకల దేవేందర్, బూరుగు వంశీకృష్ణ, జెట్టి చందు, రాచర్ల సాగర్, వెజ్జ సదన్ తదితరులు హాజరై, హరీష్ రెడ్డి అడుగుజాడల్లో తాము కూడా సేవా కార్యక్రమాల్లో భాగస్వాములవుతామని చాటిచెప్పారు.

# పట్టణాల సమగ్రాభివృద్ధికి 30 రోజుల యాక్షన్ ప్లాన్

**ప్రాజెక్టుల పురోగతి పర్యవేక్షణకు నోడల్ అధికారుల నియామకం**
**ప్రజా భద్రతకు ప్రథమ ప్రాధాన్యం కల్పించాలి**
**మున్సిపల్ భూములు ప్రజా ఆస్తులు.. అమ్మడానికి వీల్లేదు**
**మున్సిపాల్టీల్లో మౌలిక వసతుల కల్పనను ప్రశంసించిన ముఖ్యమంత్రి**
**పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్. సురేష్ కుమార్**



**విజయవాడ, జూన్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పట్టణాల సమగ్రాభివృద్ధికి 30 రోజుల కార్యాచరణ ప్రణాళికను అర్బన్ మున్సిపాల్టీల్లో అధికారులు ఖచ్చితంగా అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్. సురేష్ కుమార్ అన్నారు. స్థానిక మురళీ ఫార్చ్యూన్ హోటల్ లో అర్బన్ ఛాలెంజ్ ఫండ్ కెపాసిటీ బిల్డింగ్ రెండు రోజుల వర్క్ షాపులో భాగంగా బుధవారం నిర్వహించిన ముగింపు కార్యక్రమానికి పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్. సురేష్ కుమార్ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ... రాష్ట్రంలోని అన్ని పట్టణ స్థానిక సంస్థలు (ఖుదీం) నిర్దేశిత కాలపరిమితితో కూడిన 30 రోజుల కార్యాచరణ ప్రణాళికను త్వరితగతిన అమలు చేయాలన్నారు. రెండు రోజుల పాటు జరిగిన ఉన్నత స్థాయి ముగింపు సదస్సులో పట్టణ సంస్కరణల కోసం అధికారులు చూపిన నిబద్ధతను అభినందించారు. ప్రతి మున్సిపాలిటీ కనీసం ఒక లాభదాయకమైన ప్రాజెక్ట్ ను, పెద్ద కార్పొరేషన్లు (విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, రాజమండ్రి, తిరుపతి) ఒకటి కంటే ఎక్కువ ప్రాజెక్టులను ప్రతిపాదించాలన్నారు. వీటిలో డీపీఆర్ లు, ఆర్థిక అంచనాలు, స్పష్టమైన ఆదాయ వనరులు మరియు నిర్వహణ ప్రణాళికలు ఉండాలన్నారు. మున్సిపాల్టీల్లో మౌలిక వసతుల కల్పనను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రశంసించారన్నారు. ముఖ్యమంత్రికి అనేక విధాలుగా మున్సిపాల్టీలపై ఫీడ్ బ్యాక్ వస్తుందని, నెలకోసారి సమీక్ష కూడా చేస్తున్నారన్నారు. వివిధ ప్రాజెక్టుల పురోగతిని పర్యవేక్షించడానికి ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డవలప్మెంట్ కార్పొరేషన్ తో ప్రతిరోజూ సమన్వయం చేసుకోవడానికి ప్రతి మున్సిపాలిటీ నుండి ఒక ప్రత్యేక నోడల్ ఆఫీసర్‌ను నియమించాలన్నారు. మున్సిపల్ భూములు, ఆస్తులు ప్రజా ఆస్తులని, వాటిని అమ్మడానికి వీల్లేదని స్పష్టం చేశారు. వాటిని 'అసెట్ వాల్యూ క్యాప్చర్' మోడల్ కింద వాణిజ్య సముదాయాలు, మార్కెట్లు, పెట్ పార్కులు లేదా స్పోర్ట్స్ ఎరీనాలుగా అభివృద్ధి చేసి ఆదాయ వనరులుగా మార్చాలన్నారు.

వార్తా ప్రభ

# హైదరాబాద్

## అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ పరీక్షల షెడ్యూల్!!

**● జూన్ 14 నుంచి డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు ప్రారంభం ● మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్షలు ● మరింత సమాచారం కోసం 7382929655 నంబర్‌ను సంప్రదించాలి ● స్టడీ సెంటర్ కో-ఆర్డినేటర్ డాక్టర్ జి.సుబ్బారావు**



**పెద్దపల్లి/గోదావరిఖని: జూన్ 10 (వార్తాప్రభ ప్రతినిధి)** గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం స్టడీ సెంటర్ (కోడ్ నం: 055) పరిధిలో డిగ్రీ ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సర విద్యార్థులకు సెమిస్టర్ పరీక్షల తేదీలను ప్రకటిస్తూ ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు స్టడీ సెంటర్ కో-ఆర్డినేటర్ డాక్టర్ జి. సుబ్బారావు, కళాశాల ప్రిన్సిపాల్ జై కిషన్ ఓజా. దీని ప్రకారం బి.ఏ, బి.కామ్, బి.ఎస్సీ కోర్సుల విద్యార్థులకు ఈ పరీక్షలు నిర్వహించనున్నారు. మొదటి సంవత్సరం విద్యార్థులకు 2వ సెమిస్టర్, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు 4వ సెమిస్టర్, తృతీయ సంవత్సరం విద్యార్థులకు 6వ సెమిస్టర్ పరీక్షలు జరుగుతాయి. వీటిలో 6వ సెమిస్టర్ పరీక్షలు జూన్ 14 నుండి జూన్ 19, 4వ సెమిస్టర్ పరీక్షలు జూన్ 22 నుండి జూన్ 29, 2వ సెమిస్టర్ పరీక్షలను జూలై 01 నుండి జూలై 07 వరకు నిర్వహించనున్నారు. ఈ పరీక్షలన్నీ కూడా మధ్యాహ్నం 2:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు జరుగుతాయి. విద్యార్థులు తమ హాల్ టికెట్లను ఇంటర్నెట్ సెంటర్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. అభ్యర్థులు పరీక్షల సమయాలను గమనించి హాజరుకావాలని కోరారు. మరింత సమాచారం కోసం విద్యార్థులు కళాశాల మొబైల్ నంబర్ 7382929655 నందు సంప్రదించవచ్చు అని పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వారు ప్రకటనలో పేర్కొన్నారు.

## వర్షపు నీరు ప్రజలను ఇబ్బంది పెట్టకుండా తక్షణమే తగు చర్యలు తీసుకోండి

**మున్సిపల్ కమిషనర్ ఆదేశం**



**శేరిలింగంపల్లి,జూన్ 10 (వార్తాప్రభ):** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జి.సృజన శేరిలింగంపల్లి జోన్ జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ ఐఏఎస్, సూపరింటెండింగ్ ఇంజనీర్,డిప్యూటీ కమిషనర్లతో కలిసి జోన్ పరిధిలోని ఎన్నికల సంఘం కార్యాలయం వద్ద, సంతోష్ ధాబా సమీపంలోని నీటి నిల్వ ప్రాంతాలను బుధవారం పరిశీలించారు. క్షేత్రస్థాయిలో పరిస్థితులను అంచనా వేసి,సమస్యలను గుర్తించడంతో పాటు డ్రైనేజీ వ్యవస్థ పనితీరును సమీక్షించారు. వర్షపు నీరు సజావుగా వెళ్లేలా,ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## కార్మిక సంఘం బందుకు సంపూర్ణ మద్దతును ప్రకటించిన బీసీఐక్యవేదిక.



**జవహర్ నగర్, జూన్ 10: (వార్త ప్రభ)** కీసర సర్కిల్ జవహర్ నగర్ లో అంబేద్కర్ చౌరస్తాలో భవన నిర్మాణ కార్మికుల సంఘం యొక్క బంద్ బుధవారం రోజున శాంతియుతంగా ప్రశాంతంగా బంద్ ను పాటించడం జరిగింది. భవన నిర్మాణ కార్మిక సంఘం తాపీ మేస్త్రులకు న్యాయం జరిగేలా చేపట్టిన ఈ బంద్ బీసీ ఐక్యవేదిక సంపూర్ణ మద్దతును ప్రకటించింది. అనంతరం బిసి ఐక్యవేదిక అధ్యక్షులు మారోజు సోమాచారి చారి మాట్లాడుతూ జవహర్ నగర్ ఇంత పెద్దగా నిర్మాణం కావడానికి తాపీ మేస్త్రిల శ్రమ, వారి త్యాగం, అద్దాల మేడల వెనుక వారి కృషి ఎంతో ఉందని తాపీ పట్టుకొని పనిచేయనిది ఎవరు కూడా నిర్మాణాలు చేయలేరని అన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ సంఘం అధ్యక్షులు కొయ్యడా వెంకటేష్, మేస్త్రీల సంఘం అధ్యక్షులు చెన్నపురం యాదయ్య, ఆ సంఘం ప్రధాన కార్యదర్శి బూడిద వెంకటేష్, కోశాధికారి, కోట్ల చెన్నారెడ్డి, బీసీ ఐక్యవేదిక నాయకులు, కోశాధికారి రేగోటి సురేష్, కార్యదర్శి మల్లేష్, నాగరాజ్ ఆచారి, రాజు యాదవ్, ప్రచార కార్యదర్శి రామ్ బ్రహ్మచారి, మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## ఎల్ నినో గుప్పిట్లో భారతదేశం? అయితే కరువు లేకపోతే వరదలు!

పసిఫిక్ మహాసముద్రంలో అత్యంత శక్తివంతమైన 'ఎల్ నినో' ప్రక్రియ ప్రారంభమైందని..ఇది రికార్డు స్థాయి తీవ్రతకు చేరుకునే అవకాశం ఉందని యూరోపియన్ సెంటర్ ఫర్ మీడియం-రేంజ్ వెదర్ ఫోర్కాస్ట్స్ తాజా అంచనాలు హెచ్చరిస్తున్నాయి. భూమధ్యరేఖ వెంబడి ఉన్న పసిఫిక్ మహాసముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు ఈ ఏడాది నవంబర్ నాటికి సాధారణం కంటే ఏకంగా 3.5 డిగ్రీల సెంటీగ్రేడ్ మేర పెరిగే ప్రమాదం ఉందని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. చరిత్రలోనే అత్యంత తీవ్రమైన పరిణామాలలో ఒకటిగా నిలవబోతున్న ఈ మార్పు... ప్రపంచవ్యాప్తంగా వాతావరణ వ్యవస్థలను అతలాకుతలం చేసే ముప్పును తెచ్చిపెడుతోంది. పసిఫిక్ సముద్రంలో వచ్చే ఈ మార్పులు కొన్ని ప్రాంతాలలో తీవ్రమైన కరువులకు, మరికొన్ని ప్రాంతాలలో ముంచెత్తే వరదలకు కారణం కానున్నాయి. భూమధ్యరేఖ ప్రాంతంలోని పసిఫిక్ మహాసముద్ర ఉపరితల జలాలు అసాధారణంగా వేడెక్కడమే ఎల్ నినో. ఈ ఉష్ణోగ్రత మార్పులు సముద్రానికి వేల కిలోమీటర్ల దూరంలో ఉన్న దేశాల వాతావరణాన్ని సైతం శాసిస్తాయి. సముద్రపు నీరు వేడెక్కినప్పుడు వాతావరణ గాలి ప్రసరణలో భారీ మార్పులు సంభవిస్తాయి. ఇది అంతర్జాతీయంగా వర్షపాతం, ఉష్ణోగ్రతలు, తుఫానుల గమనాన్ని పూర్తిగా మార్చేస్తుంది. గతంలో సంభవించిన బలమైన ఎల్ నినోల వల్ల ప్రపంచవ్యాప్తంగా రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదు కావడమే కాకుండా.. ఊహించని ప్రకృతి వైపరీత్యాలు సంభవించాయి. భారతదేశానికి ఎల్ నినో ముప్పు అత్యంత ప్రమాదకరమైనది. ఎందుకంటే దేశ వార్షిక వర్షపాతంలో దాదాపు 70 శాతం వాటాను అందించే నైరుతి రుతుపవనాలపై ఎల్ నినో తీవ్ర ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. ప్రతి ఎల్ నినో సంవత్సరం కరువుకు దారితీయకపోయినా.. భారతదేశ చరిత్రలో నమోదైన అత్యంత దారుణమైన కరువు సంవత్సరాలన్నీ బలమైన ఎల్ నినో ప్రభావంతో ముడిపడి ఉన్నాయి. ప్రస్తుత అంచనాల ప్రకారం.. పసిఫిక్‌లో పెరుగుతున్న ఈ వేడి 2026 చివరి నాటికి .. 2027 లో దేశవ్యాప్తంగా వర్షపాతాన్ని భారీగా తగ్గించి.. తీవ్రమైన సాగునీటి, తాగునీటి కొరతకు కారణం కావచ్చు. వర్షపాతం తగ్గడమే కాకుండా... ఎల్ నినో ప్రభావం వల్ల దేశంలో ఎండ తీవ్రత –ఉష్ణోగ్రతలు మునుపెన్నడూ లేని విధంగా పెరిగే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. దేశంలోని కొన్ని ప్రాంతాలు వర్షాలు లేక కరువుతో ఎండిపోతుంటే....వాతావరణ అసమతుల్యత కారణంగా మరికొన్ని ప్రాంతాలు అకస్మాత్తుగా ముంచెత్తే అకాల భారీ వర్షాలు, వరదలతో అతలాకుతలం అయ్యే విచిత్రమైన పరిస్థితులు తలెత్తవచ్చు. అయితే రానున్న నెలల్లో సముద్ర గమనాన్ని బట్టి ఈ కాలానుగుణ అంచనాలలో మార్పులు వచ్చే అవకాశం కూడా లేకపోలేదు పసిఫిక్ మహాసముద్రం వేడెక్కే ఈ ధోరణి ప్రస్తుత మార్గంలోనే కొనసాగితే... భారతదేశ వ్యవసాయ రంగం, ఆర్థిక వ్యవస్థ తీవ్ర సవాళ్లను ఎదుర్కోవాల్సి ఉంటుంది. అందుకే ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్లైమేట్ ఏజెన్సీలతో పాటు భారతీయ వాతావరణ శాస్త్రవేత్తలు కూడా పసిఫిక్ ఉష్ణోగ్రతలను నిరంతరం నిశితంగా గమనిస్తున్నారు. రానున్న కొద్ది నెల్లలో వెలువడే వాతావరణ నివేదికలు ఎల్ నినో కచ్చితమైన తీవ్రతను...అది మన రుతుపవనాలపై చూపే స్పష్టమైన ప్రభావాన్ని నిర్ధారించనున్నాయి. హైదరాబాద్ సహా పలు మెట్రోల్లో భీభత్సమైన వర్షం కురవడం లేదా అధిక ఉష్ణోగ్రతలు నమోదవ్వడం కూడా ఎల్.నినో ప్రభావంగానే చూడవచ్చు.

## మెరుగైన వైద్యం కోసం రూ 10 లక్షల 50 వేల విలువైన ఎల్ ఓ సీ లు అందజేత




విజయవాడ పశ్చిమ జూన్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)ఎమ్మెల్యే సుజనా చౌదరి సౌజన్యంతో ముఖ్యమంత్రి సహాయనిది నుండి మంజూరైన ఎల్ ఓ సీ (లెటర్ ఆఫ్ క్రెడిట్) పత్రాలను బుధవారం ఎన్డీఏ కార్యాలయంలో కూటమి నేతలు బాధితుల కుటుంబాలకు అందజేశారు .46 వ డివిజన్, లంబాడి పేటకు చెందిన షేక్ అమీరున్ (23) ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో పసికందుకు జన్మనివ్వగా ఆ చిన్నారి వైరల్ మయోకార్డైటిస్ తో బాధపడుతుంది.. మెరుగైన వైద్యం కోసం ఎన్డీఏ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ 4 లక్షల92 వేలవిలువైన ఎల్ ఓ సీ ను కూటమి నేతలు బాదర్ల శివ, చుక్కా నరేష్, దనాల శ్రీనివాసరావు చిన్నారి తండ్రికి అందజేశారు.. అదేవిధంగా 51 డివిజన్ కుమ్మరి వీధికి చెందిన ఎస్ మెహర్ కల్యాణ్ (49)ఎపిడ్యూరల్ కలెక్షన్స్( వెన్నెముక) చికిత్స కోసం ఎన్డీఏ కార్యాలయంలో వైద్యం సాయం కోసం దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ 5 లక్షల 58 వేల ఎల్ ఓ సీ ను బాధితుడి కుటుంబ సభ్యులకు 51 వ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు పోలవరపు దుర్గారావు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు గడ్డం శ్రీనివాసరావు అందజేశారు.. త్వరితగతిన స్పందించి ఎల్ ఓ సీ పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే సుజనా చౌదరి కు బాధితుల కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు..

## ఇగ్నో జులై 2026 సెషన్ ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

**విజయవాడ పశ్చిమ జూన్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఇందిరా గాంధీ జాతీయ సార్వత్రిక విశ్వ విద్యాలయం జులై 2026 నుంచి ప్రారంభమయ్యే విద్యా సంవత్సరానికి ఆన్ లైన్ ద్వారా పోస్ట్ గ్రాడ్యుయేట్, డిగ్రీ, డిగ్రీ ఆనర్స్, పీ.జీ. డిప్లమా, డిప్లమా మరియు సర్టిఫికెట్ కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు విజయవాడ ప్రాంతీయ కేంద్రం రీజనల్ డైరెక్టర్ డా. కె. సుమలత బుధవారం పత్రికలకు విడుదలచేసిన ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవడానికి ఆఖరు తేదీ 15 జులై, 2026 అని తెలిపారు.పీ.జి రెండవ సంవత్సరం, డిగ్రీ రెండవ, మూడవ సంవత్సరం మరియు సెమిస్టర్ విధానం లో చదివే విద్యార్థులు రీ-రిజిస్ట్రేషన్ ఫీజును ఆన్ లైన్ ద్వారా జూన్ 30వ తేదీ వరకు చెల్లించవచ్చని తెలిపారు. ఇతర వివరాలకు ఇగ్నో వెబ్ సైట్ (www.ignou.ac.in) ని గాని లేదా కొత్తపేటలోని హిందూ హైస్కూల్ ప్రాంగణంలో గల ఇగ్నో ప్రాంతీయ కేంద్రాన్ని స్వయంగా గాని లేదా 0866-2565253 ఫోన్ నెంబర్ ద్వారా సంప్రదించాలని తెలియచేసారు.

# క్యూఆర్ కోడ్ ఆధారిత డిజిటల్ డోర్ నంబరింగ్ కార్యక్రమంపై సమీక్ష సమావేశం





**విజయవాడ పశ్చిమ జూన్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మున్సిపల్ పరిపాలన శాఖ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "క్యూఆర్ కోడ్ ఆధారిత డిజిటల్ డోర్ నంబరింగ్ వ్యవస్థ" అమలు పురోగతిపై విజయవాడ నగరపాలక సంస్థ డెప్యూటీ కమిషనర్ రెవెన్యూ జీ. సృజన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నగరంలోని ప్రతి ఆస్తికి ప్రత్యేక డిజిటల్ గుర్తింపును కల్పించేందుకు చేపట్టిన ఈ కార్యక్రమాన్ని నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఆస్తుల వివరాల సేకరణ, ప్రాపర్టీ పార్సెల్ మ్యాపింగ్, జియో ట్యాగింగ్, రోడ్ల మ్యాపింగ్, ఈఆర్పీ డేటా సమన్వయం వంటి ప్రక్రియలను అత్యంత ఖచ్చితత్వంతో నిర్వహించాలని సూచించారు .ప్రతి ఆస్తికి కేటాయించబడే క్యూఆర్ కోడ్ ద్వారా పౌర సేవలను మరింత పార దర్శకంగా, వేగవంతంగా మరియు సమర్ధవంతంగా అందించే అవకాశం కలుగుతు ందని తెలిపారు. ఫీల్డ్ స్థాయిలో ఎదురవుతున్న సమస్యలను అధికారులు సమావేశంలో డెప్యూటీ కమిషనర్ దృష్టికి తీసుకురాగా, వాటి పరిష్కారానికి అవసరమైన సూచనలు అందించారు.డిజిటల్ డోర్ నంబరింగ్ కార్యక్రమంలో డేటా నాణ్యత, భౌగోళిక గుర్తింపుల ఖచ్చితత్వం మరియు ఆస్తి వివరాల సమగ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. నగరాభివృద్ధి ప్రణాళికలు, పన్నుల నిర్వహణ, పౌర సేవల మెరుగుదలలో ఈ డిజిటల్ డేటా కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.ఈ సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్లు ఏ.యు.బి. శర్మ, హెలెన్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 12 సంవత్సరాల విజయవంతమైన పాలన సందర్భంగా ప్రత్యేక అభిషేకం, పూజా కార్యక్రమాలు




**విజయవాడ పశ్చిమ జూన్ 10:(వార్తా ప్రభ ప్రతినిధి)**భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్ ఆదేశాల మేరకు, బీజేపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ మార్గదర్శకత్వంలో, బీజేపీ గవర్నర్‌పేట మండల అధ్యక్షులు ప్రవీణ్ జైన్ రాంకా ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకం మరియు పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.భారతదేశ ప్రజాస్వామ్య చరిత్రలో ప్రజల చేత నేరుగా ఎన్నికైన ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ విజయవంతంగా 12 సంవత్సరాల పాలన పూర్తి చేసి, సుమారు 4399 రోజులకుపైగా దేశానికి సేవలందిస్తూ చరిత్ర సృష్టించిన సందర్భంగా ఈ కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా శ్రీ కాశీ విశ్వేశ్వర అన్నపూర్ణ దేవాలయం (గోపు వారి వీధి), శ్రీ ముత్యాలమ్మ తల్లి దేవాలయం (సీతారాంపురం), శ్రీ శ్రీ శ్రీ అంకమ్మ తల్లి దేవాలయం (దుర్గా అగ్రహారం)లలో ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, పూజలు నిర్వహించి దేశాభివృద్ధి, ప్రజల సంక్షేమం, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆయురారోగ్యాల కోసం ప్రార్థనలు చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు హేమంత్ జైన్ , మాజీ మండల అధ్యక్షులు పోతుల సాంబశివరావు , రాయుడు శ్రీనివాసరావు , మండల ఉపాధ్యక్షులు మరియు కార్యక్రమం ఇన్‌చార్జ్ తలశిల సాంబశివరావు , మండల ఉపాధ్యక్షులు రామనాథం వెంకటేశ్వరరావు , మండల ప్రధాన కార్యదర్శి పసుమర్తి రాజేష్ , బీజేపీ రాష్ట్ర కార్యాలయ కార్యదర్శి బి.ఎల్.ఎన్. పవన్ , దత్తి అజయ్ కుమార్, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గత 12 సంవత్సరాలలో శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి, సుశాసనం, పేదల సంక్షేమం, జాతీయ భద్రత, ప్రపంచ స్థాయిలో భారత ప్రతిష్ఠ పెంపు వంటి అనేక రంగాలలో విశేష పురోగతి సాధించిందని పేర్కొన్నారు. దేశ సేవకు అంకితభావంతో పనిచేస్తున్న ప్రధానమంత్రి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు.

# ఉచిత యోగా శిక్షణతో యోగాంధ్ర 2026

### నగర ప్రజలకు విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర పిలుపు



**విజయవాడ పశ్చిమ జూన్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)** యోగాంధ్ర -- ఆరోగ్యాంధ్ర 2026 కార్యక్రమంలో పాల్గొనదలిచిన వారు ఈ యోగాంధ్ర -- ఆరోగ్యాంధ్ర 2026 నమోదు పోర్టల్ (https://yogandhra.ap.gov.in/?utm_sourceRchatgpt.com#/home/yoga-registration2026) లింక్ ద్వారా నమోదు చేసుకోవచ్చని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర తెలిపారు. నమోదు అనంతరం శిక్షణ కేంద్రం, తేదీ మరియు సమయ వివరాలు సంబంధిత అభ్యర్థుల మొబైల్ ఫోన్‌కు ఎస్ ఎమ్ ఎస్ ద్వారా వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రజలందరూ భాగస్వాములు కావాలని అన్నారు.విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో యోగా శిక్షణా కార్యక్రమాలతో పాటు యోగా పోటీలు కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వార్డు స్థాయి నుంచి నగర, జిల్లా, రాష్ట్ర స్థాయిల వరకు ఈ కార్యక్రమాలు విస్తరించనున్న నేపథ్యంలో ప్రజలందరూ భాగస్వాములై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.జూన్ 7 నుండి జూన్ 21 వరకు ప్రతిరోజూ ఉదయం 5.30 గంటలకు నగరంలోని భవానీపురం లోని బెర్మ్ పార్క్, సత్యనారాయణపురం లోని బి ఆర్ టి ఎస్ రోడ్, ఎంజీ రోడ్ లోని అంబేద్కర్ స్మృతి వనం, కృష్ణలంక లోని రివర్ ఫ్రంట్ పార్క్ ప్రాంతాల్లో యోగా శిక్షణా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. నగర ప్రజలు, యువత, మహిళలు, విద్యార్థులు, ఉద్యోగులు, వృద్ధులు అధిక సంఖ్యలో పాల్గొని యోగా సాధనను దైనందిన జీవితంలో భాగంగా మార్చుకోవాలని కమిషనర్ ధ్యానచంద్ర కోరారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని యోగాను ఒక రోజు కార్యక్రమంగా కాకుండా శాశ్వత ఆరోగ్య జీవనశైలిగా అలవర్చుకోవాలని అన్నారు.

# స్పీకర్ అయ్యన్నపాత్రుడు కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) నివాసంలో ఘన స్వాగతం



**జగ్గయ్యపేట జూన్ 10 (వార్తప్రభ)**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు , వారి కుమారుడు రాజ్యసభ సభ్యులు చింతకాయల విజయ్ కుటుంబ సభ్యులతో కలిసి పెనుగంచిప్రోలు గ్రామంలోని శ్రీ గోపయ్య సమేత లక్ష్మీ తిరుపతమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం జగ్గయ్యపేట శాసనసభ్యులు తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) స్పీకర్ అయ్యన్నపాత్రుడు కుటుంబ సభ్యులను తమ గృహానికి ఆహ్వానించారు. ఎమ్మెల్యే ఆహ్వానాన్ని మన్నించి వారి నివాసానికి విచ్చేసిన స్పీకర్ కుటుంబ సభ్యులకు శ్రీరాం తాతయ్య, సోదరులు శ్రీరాం సాయి ప్రసాద్ , శ్రీరాం ధనుంజయ్ (చిన్నబాబు) ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా అతిథుల కోసం ప్రత్యేకంగా ప్రేమ విందును ఏర్పాటు చేశారు. ప్రేమ విందును స్వీకరించిన అనంతరం కుటుంబ సభ్యులు పరస్పరం ఆత్మీయంగా ముచ్చటించుకుని వివిధ అంశాలపై చర్చించారు. అనంతరం స్పీకర్ అయ్యన్నపాత్రుడు కుటుంబ సభ్యులు అక్కడి నుండి బయలుదేరి తమ నివాసానికి వెళ్లారు.

# సర్ పై అవగాహన సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే



**జగ్గయ్యపేట జూన్ 10 (వార్తప్రభ)** పట్టణంలోని కోదాడ రోడ్డులో గల వ్యవసాయ మార్కెట్ యార్డులో జగ్గయ్యపేట పట్టణ మరియు మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్ పై అవగాహన సదస్సు కార్యక్రమంలో శాసనసభ్యులు తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్టీ నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ సర్ కార్యక్రమం యొక్క ఉద్దేశ్యం, ప్రజలకు కలిగే ప్రయోజనాలు, పార్టీ శ్రేణులు చేపట్టాల్సిన కార్యాచరణపై వివరంగా అవగాహన కల్పించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు మరింత సమర్థవంతంగా చేరవేసేందుకు ప్రతి కార్యకర్త బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు.పార్టీ బలోపేతానికి, ప్రజల సమస్యల పరిష్కారానికి తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని పేర్కొంటూ, నాయకులు మరియు కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు మరియు పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ కో కన్వీనర్ పోచంపల్లి సొసైటీ చైర్మన్ ముల్లంగి రామకృష్ణారెడ్డి, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేక వెంకటేశ్వర్లు, జగ్గయ్యపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గౌరవరం సొసైటీ చైర్మన్ కట్టా వెంకట నరసింహారావు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అడుసుమల్లి ప్రభాకర్, సొసైటీ చైర్మన్ ధూళిపాళ్ల లక్ష్మణరావు, బూదవాడ గ్రామ మాజీ సర్పంచ్ పొట్టపొంగు బాబురావు, తిరుమలగిరి దేవస్థానం మాజీ చైర్మన్ దర్శి విజయ నరసింహారావు, బొల్లెపల్లి భోజరాజు మరియు వివిధ హోదాలలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కయా కింగ్ క్రీడాకారుడు వెంకటచరణ్ కు నగదు బహుమతి అందించిన సుజనా ఫౌండేషన్...

### ఎన్డీఏ కార్యాలయంలో అందజేసిన కార్యాలయ సిబ్బంది..




**విజయవాడ పశ్చిమ జూన్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్రస్థాయిలో కయా కింగ్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి అనేక పథకాలను సాధిస్తున్న వెంకట చరణ్ ను ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆధ్వర్యంలోని సుజనా ఫౌండేషన్ సత్కరించి రూ 5000 వేలు ప్రోత్సాహక నగదు బహుమతి అందించింది..కుమ్మరిపాలెం కు చెందిన వెంకట చరణ్ పీ బీ సిద్ధార్థ ఆర్ట్స్ కాలేజీలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు.. గత ఏడాది కర్నూల్ లో జరిగిన కయాకింగ్ రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తా చాటి గోల్డ్ మెడల్ , అంతకుముందు సిల్వర్ మెడల్ కైవసం చేసుకున్నాడు, ఈ నెల 12,13 తేదీలలో ఛత్తీస్ ఘడ్ ,రాయపూర్ లో జాతీయస్థాయిలో జరగనున్న కయాకింగ్ (వాటర్ స్పోర్ట్స్) పోటీలకు ఎంపికయ్యాడు..ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాలతో కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్,భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో సుజనా ఫౌండేషన్ ద్వారా ప్రోత్సాహక నగదు బహుమతి అందజేశారు. ఎమ్మెల్యే సుజనాకు వెంకట చరణ్ కృతజ్ఞతలు తెలిపాడు..

## గడే సాయి కృష్ణ ఆచూకీని తెలియజేయండి

### పోలీస్ కమిషనర్ కు సామాజిక వేత్త ఆకుల శ్రీనివాస్ వినతి



**విజయవాడ పశ్చిమ జూన్ 10 : (వార్తా ప్రభ ప్రతినిధి)**గత నెల రోజుల నుంచి కనిపించకుండా పోయిన గడే సాయి కృష్ణ అనే యువకుడి ఆచూకీ తెలియజేయాలని పోలీస్ కమిషనర్ కు ప్రముఖ సామాజికవేత్త ఆకుల శ్రీనివాస్ కుమార్ విజ్ఞప్తి చేశారు. బుధవారం గడే సాయి కృష్ణ తల్లి గడే విజయలక్ష్మి తన కుమారుడి ని పోలీసులు తీసుకెళ్లి నెలరోజులు కావస్తుందని, ఇంతవరకు అతని ఆచూకీని పోలీసులు తనకు తెలియజేయడం లేదంటూ తనకు న్యాయం చేయాలని కోరుతూ ఆకుల శ్రీనివాస్ కుమార్ కు ఒక వినతిపత్రం అందజేశారు. ఒక నాన్ బెయిలబుల్ వారెంట్ విషయంలో తన కుమారుడిని కృష్ణలంక పోలీసులు నెల రోజుల క్రితం మార్కాపురంలో అదుపులోకి తీసుకుని కృష్ణలంక పోలీస్ స్టేషన్కు తీసుకురావడం జరిగిందని అయితే అప్పటి నుంచి అతని ఆచూకీ చెప్పడం లేదంటూ ఈ సందర్భంగా ఆమె ఆకుల శ్రీనివాస్ వద్ద కన్నీరు మున్నీరుగా విలపించారు. దీనిపై స్పందించిన ఆకుల శ్రీనివాస్ కుమార్ మాట్లాడుతూ సాయి కృష్ణ ఆచూకీని తెలియజేయాలని పోలీసు కమిషనర్ కు విజ్ఞప్తి చేయడం జరిగింది.

## భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 4,399 రోజులు పాలన సందర్భంగా పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు



**విజయవాడ పశ్చిమ జూన్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**భారత ప్రధాని నరేంద్ర మోడీ తన పదవీ బాధ్యతలతో దేశాన్ని ప్రగతి పథంలో నడిపించేవాడుగా4399 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా పశ్చిమ లో బుధవారం పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రధానమంత్రిగా బాధ్యతలు చేసి రికార్డు సృష్టించిన సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఎన్టీఆర్ జిల్లా ఆధ్వర్యంలో బీజేపీ సంస్థాగత ప్రధాన కార్యదర్శి మధుకర్ తో, రాష్ట్ర జిల్లా మండల పదాధికారులతో కలిసి కనకదుర్గమ్మ దేవాలయంలో విశేష పూజలు, కొత్తపేట పంచముఖ ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో మరియు చిట్టి నగర్ శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవాలయంలో, రమణయ్య కూలింగ్ షాపు వద్ద ఉన్న జైన్ దేవాలయంలో ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ పేరుమీద అర్చన చేయడం జరిగినది. వారికి భగవంతుడు మరింత శక్తిని ప్రసాదించాలని దేశాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లే ధైర్యాన్ని శక్తిని ప్రసాదించాలని కోరుకోవడం జరిగింది.

## అక్కయ్య అభిలాష

మమకారాల తోటలో
మహనీయుల బాటలో
మంచిగా జీవిద్దాం!
మరుపురాని కోటలో
అనురాగాల వాడలో
స్నేహమనే మేడలో
కలసిమెలసి సాగుదాం!
కన్నవారి నీడలో
అనుభూతుల తేరులో
ఆనందపు యేరులో
అందరూ బాగుందాం!
ఇల షికారుల కారులో
తల్లిదండ్రుల ప్రేమలో
గుణవంతుల చెలిమిలో
అభివృద్ధి చెందుదాం!



గురుదేవుల బోధలో

-గద్వాల సోమన్న,
ఎమ్మిగనూరు,
సెల్ :9966414580

# కృష్ణా తరంగాల పవిత్ర యోగా సంగమం..

- ఇబ్రహీంపట్నం ఫెర్రీ వద్ద ఘనంగా పర్యాటక థీమ్ యోగా
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్, ఆయుష్ డైరెక్టర్ రోణంకి గోపాలకృష్ణ





**ఇబ్రహీంపట్నం జూన్ 10(వార్తా ప్రభ ప్రతినిధి):** మన పూర్వీకులు వారసత్వంగా ఇచ్చిన వెలకట్టలేని గొప్ప సంపద యోగా అని.. శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించే యోగాను ప్రతిఒక్కరూ తమ రోజువారీ జీవితంలో భాగం చేసుకొని.. సుసంపన్న, ఆరోగ్య ఆనంద స్వర్ణాంధ్రను సాకారం చేయడంలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్, ఆయుష్ డైరెక్టర్ రోణంకి గోపాలకృష్ణ అన్నారు. యోగాంధ్ర-2026లో భాగంగా బుధవారం జిల్లా ఆయుష్, పర్యాటకం, వైద్య ఆరోగ్యం, రెవెన్యూ, పర్యాటకం, విద్య, మునిసిపల్ తదితర శాఖల సంయుక్త ఆధ్వర్యంలో వీటీపీఎస్ భాగస్వామ్యంతో ఇబ్రహీంపట్నం, పవిత్ర సంగమం వద్ద ప్రత్యేక యోగాభ్యసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ జి.లక్ష్మీశ, ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్, ఆయుష్ డైరెక్టర్ రోణంకి గోపాలకృష్ణ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, కొండపల్లి మునిసిపల్ ఛైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు.. వివిధ శాఖల అధికారులు, విద్యార్థులు, యోగా ఔత్సాహికులతో కలిసి యోగాసనాలను అభ్యసించారు. చిన్నారుల ఆర్టిస్టిక్ యోగా ప్రదర్శనలు అబ్బురపరిచాయి. ఈ సందర్భంగా ప్రజా రాజధాని అమరావతితో విద్యార్థులు ప్రదర్శించిన మానవహారం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమం సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ గతేడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని.. ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లోనూ యోగాభ్యసన జరుగుతోందన్నారు. పర్యాటక థీమ్ యోగాలో భాగంగా పవిత్ర సంగమం వద్ద యోగా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఆయుష్ డిపార్టుమెంట్ రూపొందించిన 45 నిమిషాల కామన్‌యోగా ప్రోటోకాల్ ఆధారంగా యోగాను ప్రతి వర్గానికీ చేరువచేసేందుకు కృషిచేస్తున్నామని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ మాట్లాడుతూ.. మన పూర్వీకులు వారసత్వ సంపదగా ఇచ్చిన యోగా విశిష్టతను తెలుసుకొని ప్రతిఒక్కరూ యోగాను ఆచరించాలని సూచించారు. శరీరాన్ని, మనసుకు వారధిగా యోగా నిలుస్తోందని, ప్రపంచం నలుమూలలకూ యోగా విశిష్టతను చేరువచేసేందుకు గౌరవ ప్రధాని కృషిచేస్తున్నారని. గౌరవ ముఖ్యమంత్రి మార్గనిర్దేశనంతో యోగా కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. పర్యాటక ప్రాంతాలపై అవగాహన, వాటి విశిష్టతను చాటిచెప్పడంతో పాటు యోగాపైనా అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. కొండపల్లి, మూలపాడు వంటి ప్రాంతాలు నవ్య రాజధాని ప్రాంతానికి ఊపిరితిత్తులు వంటివని.. ఇలాంటి వాటిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపైనా ఉందన్నారు. గౌరవ ప్రధాని, గౌరవ సీఎం ప్రతిరోజూ యోగాను ఆచరిస్తారని.. ప్రజలను జాగ్రతం చేసేందుకు నిర్వహిస్తున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని ఆరోగ్యకర, ఆనందకర జీవితాన్ని సొంతం చేసుకోవాలని శాసనసభ్యులు వెంకట కృష్ణప్రసాద్ అన్నారు. ఆయుష్ డైరెక్టర్ రోణంకి గోపాలకృష్ణ మాట్లాడుతూ.. జిల్లా కలెక్టర్ వారి చొరవతో ఈ రోజు యోగా కార్యక్రమం ఆహ్లాదకర వాతావరణంలో అత్యంత ప్రొఫెషనల్‌గా జరిగిందని పేర్కొన్నారు. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తోందని.. ప్రజలు ఈ 14 రోజులకే పరిమితం కాకుండా జీవితాంతం యోగాను ఆచరించాలని సూచించారు. యోగా చేసి అనుభవించిన రోజుతో యోగా చేయకుండా ఉన్న రోజుతో పోల్చుకుంటే యోగా ఔన్నత్యం ఏపాటిదో తెలుస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో వీటీపీఎస్ చీఫ్ ఇంజనీర్ పి.శివరామాంజనేయులు, ఎన్‌టీఆర్ జిల్లా రెడ్ క్రాస్ ఛైర్మన్ డాక్టర్ జి.సమరం, జిల్లా ఆయుష్ అధికారి డా. వై.రత్నప్రియదర్శిని, జిల్లా పర్యాటక అధికారి ఎ.శిల్ప, రవాణా శాఖ అధికారి ఎం.పురేంద్ర, జిల్లా యువజన సంక్షేమ అధికారి డా. కొల్లేటి రమేష్, డీఎంహెచ్‌వో డా. జె.ఇందుమతి, వివిధ శాఖల అధికారులు, విద్యార్థులు, యోగా ఔత్సాహికులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వీటీపీఎస్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెరల సమస్యలను వన్ మ్యాన్ కమిషన్ దృష్టికి తీసుకెళ్లిన వేముల దుర్గారావు.



**మచిలీపట్నం జూన్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థల్లో బీసీలకు రాజకీయ రిజర్వేషన్ల అంశంపై సమకాలీన అనుభావిక అధ్యయనం నిర్వహిస్తున్న వన్ మ్యాన్ కమిషన్ సభ్యుడు రాజీవ్ రంజన్ మిశ్రా బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతుల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ కృష్ణాజిల్లా వడ్డెర సాధికార సమితి కన్వీనర్ వేముల దుర్గారావు, సంఘ నాయకుడు శివరాత్రి నాగరాజు కమిషన్‌ను కలిసి వడ్డెర సామాజిక వర్గం ఎదుర్కొంటున్న పలు సమస్యలను వివరించారు. జిల్లాలో వడ్డెరలు సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో వెనుకబడిన పరిస్థితుల్లో ఉన్నారని, స్థానిక సంస్థల్లో వారికి తగిన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలని కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. వడ్డెర వర్గానికి చెందిన ప్రజలు విద్య, ఉపాధి, ఆర్థికాభివృద్ధి అవకాశాల విషయంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో వారికి సముచిత రిజర్వేషన్లు, ప్రాతినిధ్యం కల్పించాల్సిన అవసరం ఉందని వినతిపత్రంలో పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వం చేపడుతున్న అనుభావిక సర్వేలో వడ్డెరల వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని తగిన సిఫార్సులు చేయాలని కమిషన్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘ ప్రతినిధులు, నాయకులు పాల్గొని తమ అభిప్రాయాలు, సమస్యలను కమిషన్ సభ్యుడికి వివరించారు. కమిషన్ ప్రజల నుంచి వచ్చిన వినతులను పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక అందజేయనున్నట్లు తెలిపారు.

## "విజయవంతంగా ముగిసిన మండల యోగ శిక్షణ తరగతులు"



**గన్నవరం, జూన్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా తీసుకుని నిర్వహిస్తున్న 12 వ అంతర్జాతీయ యోగ దినోత్సవ కార్యక్రమంలో భాగంగా గత మూడు రోజులుగా గన్నవరం మండలంలో జరుగుతున్న సచివాలయం సిబ్బందికి శిక్షణా కార్యక్రమం బుధవారం తో ముగిసింది. శిక్షణ పొందిన సచివాలయ సిబ్బంది ఆయా పరిధిలో నమోదు అయినా పౌరులందరికి శిక్షణ ఇస్తారు. కాగా ఈ శిక్షణకేంద్రాలు గన్నవరం అంబేద్కర్ కమ్యూనిటి హాల్ నందు మాస్టర్ ట్రైనర్ లు ధనియాల నాగరాజు, కే. టాన్య గిరి, కే. విజయకుమారి అలాగే గొల్లనపల్లి హైస్కూల్ కేంద్రం లో యస్. వెంకటేశ్వరావు, కేసరపల్లి కేంద్రం లో యన్. శ్రీదేవి, ముస్తాబాద హై స్కూల్ కేంద్రంలో బి. శాంతి కిరణ్ శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా గన్నవరం మండల పరిషత్ అధికారిణి స్వర్ణలత మాట్లాడుతూ శిక్షణ పొందిన సచివాలయం సిబ్బంది విధిగా తమ పరిధి లోని పౌరులకు రిజిస్ట్రేషన్ చేసి శిక్షణ ఇవ్వాలని కోరారు.

## వెలుగు కార్యాలయంలో మహిళలకు శిక్షణ



**సంగం జూన్ 10(వార్తాప్రభ ప్రతినిధి)** సంగంలోని వెలుగు కార్యాలయంలో సీడ్ క్యాపిటల్ లబ్ధిదారులైన మహిళలకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ ఆర్సెట్ స్వర్ణభారత్ ట్రస్ట్ మరియు బ్యాంకు అధికారుల ఆధ్వర్యంలో మహిళలకు వీడియో ప్రదర్శనల ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వెలుగు డీపీఎం మధుసూదన్ రావు మాట్లాడుతూ మహిళల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. గతంలో సంగం మండలంలో 22 మంది మహిళలకు ఒక్కొక్కరికి రూ.40 వేల చొప్పున సీడ్ క్యాపిటల్ రుణాలు మంజూరు చేసినట్లు చెప్పారు. అలాగే గతంలో తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించిన మహిళలకు కేవలం 6 శాతం వడ్డీతో అదనంగా రూ.75 వేల వరకు రుణ సదుపాయం కల్పిస్తున్నట్లు వెల్లడించారు. మహిళలు తమ వ్యాపారాలను మరింత విస్తరించుకోవడానికి పీఎంఎఫ్‌ఎంఈ పథకం ద్వారా 35 శాతం వరకు సబ్సిడీ అందుబాటులో ఉందని వివరించారు. ఈ పథకం ద్వారా రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు రుణాలు పొంది చిన్న వ్యాపారాలను పెద్ద స్థాయికి తీసుకెళ్లే అవకాశం ఉందని మధుసూదన్ రావు పేర్కొన్నారు. మహిళలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా మరింత బలోపేతం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ఈటీఐ డైరెక్టర్ కాశయ్య కెనరా బ్యాంకు ఫైనాన్సియల్ లీట్రసీ డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ రవిశంకర్ ఏపీఎం రవిశంకర్ రెడ్డి నాన్ ఫార్మ్ ఏపీఎం నాగేంద్ర ప్రసాద్

## అన్ని వర్గాలకు మేలు చేస్తున్న బిజెపి ప్రభుత్వం

**బిజెపి రాష్ట్ర మైనార్టీ మోర్చా అధ్యక్షుడు సయ్యద్ భాష**
**బిజెపి రాష్ట్ర మైనార్టీ మోర్చా ఆధ్వర్యంలో షాబుఖారి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు**



**ఇబ్రహీంపట్నం, జూన్ 10(వార్తా ప్రభ ప్రతినిధి):**భారతీయ జనతా పార్టీ ప్రగతి పథంలో ముందుకు దూసుకెళ్తూ 12 ఏళ్ల విజయ ప్రస్థానం పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం నాడు కొండపల్లి లోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం హజరత్ సయ్యద్ షాబుఖారి బాబా దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ సూచనలతో రాష్ట్ర బిజెపి మైనార్టీ మోర్చా అధ్యక్షుడు సయ్యద్ భాష ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అల్తాఫ్ బాబా పాల్గొని దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముందుగా బిజెపి నాయకులను ఇస్లాం సాంప్రదాయం ప్రకారం సన్మానించారు. సూఫీ మత గురువులు ఇచ్చిన నినాదం ప్రకారం 2014 సబ్ కా సాత్ సబ్ కా వికాస్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సాధ్యంలో అన్ని వర్గాలకు మేలు చేస్తూ, దేశాన్ని ముందుకు నడిపిస్తున్నారని... ఆయనకు అందరి ఆశీస్సులు... సహకారం ఉండాలని బాబా వారి వద్ద ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మైనార్టీ మోర్చా నాయకులు పాల్గొన్నారు. బిజెపి స్టేట్ సెక్రటరీ, బి నాగలక్ష్మి , మైనార్టీ మోర్చా ఉపాధ్యక్షురాలు షర్మిల, రాష్ట్ర కార్యదర్శి మస్తాన్, సీనియర్ నాయకులు మెహబూబ్, అన్వర్, షరీఫ్,రాష్ట్ర ఐటీ కో కన్వీనర్ రకీబ్,ఎన్టీఆర్ జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్షులు దుర్బేసుల మీరావలి , జనరల్ సెక్రటరీ రహీమ్, ఇంతియాజ్, ఖాయం ఖాన్ పాల్గొన్నారు.

## సంగం ప్రభుత్వ ఐటీఐలో క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్

**60 మంది విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు**



**సంగం జూన్ 10(వార్తాప్రభ ప్రతినిధి)** ఉపాధి మరియు శిక్షణ శాఖ ఆధ్వర్యంలో సంగం ప్రభుత్వ ఐటీఐలో నిర్వహించిన క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్ విజయవంతంగా ముగిసింది. ఈ డ్రైవ్‌లో పలు ప్రముఖ పరిశ్రమలకు చెందిన ప్రతినిధులు పాల్గొని విద్యార్థులను ఇంటర్వ్యూ నిర్వహించి ఎంపిక చేశారు. ఈ ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో గ్రీన్‌టెక్ ఇండస్ట్రీస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (నాయుడుపేట) నిప్పో బ్యాటరీస్ కంపెనీ లిమిటెడ్ (తడ) కిసాన్‌క్రాఫ్ట్ (పొదలకూరు--సంగం) జేకే టైర్ (చెన్నై) టాటా టోయో (శ్రీ సిటీ) అవెటెక్ గాబ్రియల్ సాంథర్ (హోసూర్) టైచ్ కాస్టెక్ ప్రైవేట్ లిమిటెడ్ (తడ) సంస్థలు పాల్గొన్నాయి. కళాశాలకు చెందిన 2020--2024 బ్యాచ్ విద్యార్థుల్లో 60 మంది ఈ ప్లేస్‌మెంట్ డ్రైవ్‌కు హాజరుకాగా వారిలో 60 మంది వివిధ కంపెనీలలో ఉద్యోగాలకు ఎంపికైనట్లు నిర్వాహకులు తెలిపారు. ఎంపికైన అభ్యర్థులు 20 ఆగస్టు 2026 నుంచి విధుల్లో చేరనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ పి విజయ మాట్లాడుతూ విద్యార్థుల విజయంపై హర్షం వ్యక్తం చేస్తూ ఎంపికైన వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతానికి సహకరించిన సిబ్బంది కంపెనీ ప్రతినిధులు విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే 2026--2028 విద్యా సంవత్సర ప్రవేశాలకు సంబంధించిన అడ్మిషన్లు జూన్ 30 నుంచి ప్రారంభమై సంబంధిత వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు.

## శ్రీ తిరుపతమ్మ అమ్మవారిని దర్శించుకున్న శాసనసభ స్పీకర్





**పెనుగంచిప్రోలు, జూన్ 10( వార్త ప్రభ )** పెనుగంచిప్రోలు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ గోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవారిని ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మరియు వారి కుమారుడు రాజ్యసభ సభ్యులు చింతకాయల విజయ్ తామ కుటుంబ సభ్యులతో కలిసి బుధవారం అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా వీరికి ఆలయ కార్య నిర్వహణ అధికారి బి మహేశ్వర్ రెడ్డి, మాజీ మంత్రివర్యులు నెట్టెం రఘురామ్, శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య ఉత్సవ కమిటీ మాజీ ఛైర్మన్ చుంచు రమేష్ బాబు,వేద పండితుల ఆధ్వర్యంలో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం వీరు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనం అనంతరం వేద పండితులు ఆశీర్వచనాలు అందజేయగా స్పీకర్ ఆయన పాత్రుడు కుటుంబ సభ్యులను అధికారులు ఆలయ మర్యాదలతో సత్కరించి అమ్మవారి ప్రసాదాలు అందజేశారు. అనంతరం వీరు దేవస్థానం ప్రాంగణంలో మొక్కను నాటారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్న పాత్రుడు విలేకరులతో మాట్లాడుతూ అమ్మ వారికృప కటాక్షలా వల్లనే నేను రాజకీయాలల్లో ఉన్నా అన్నారు. నందమూరి తరాక రామారావు పిలిసి ఎమ్మెల్యే సిటు ఇచ్చారని అప్పటి నుండి ప్రజా సమస్యలు పై పనిచేస్తూ తెలుగుదేశం పార్టీ అభివృద్ధి చెందే విదంగా పనిచేస్తూ వున్నా అన్నారు. అందుకే ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు నారా లోకేష్ నాకు శాసన సభ స్పీకర్ గా బాధ్యత లు అప్ప చెప్పారని అదే విదంగా నేను స్పీకర్ గా ఉండగానే నాకుమార్డు విజయ్ కీ రాజ్యసభ సభ్యులు గా ఎంపిక కావడం ఏంతో సంతోషంగా ఉందని అన్నారు. అలాగే మాజీ మంత్రి నెట్టెం రఘు రామ్, ఎమ్మెల్యే శ్రీ రామ్ రాజగోపాల్ తాతయ్య నాకుటుంబ సభ్యులు తో సమానమని ఏంతో ఐక్యత తో కలిసి మెలసి ఒకే పార్టీ లో ఉంటున్నామని దీనికి కూడ శ్రీ తిరుపతమ్మ అమ్మ వారి కృపఉందని తెలిపారు. అమ్మవారి కృప కటాక్షాల వాళ్ళనే తనకు రాజ్యసభ సీటు వచ్చిందని విజయ్ అన్నారు. అలాగే తెలుగుదేశం పార్టీ కష్టపడి పని చేసే వారిని గుర్తించి వారికి ఉన్నత స్థానం కల్పిస్తుందని అన్నారు. బడుగు బలహీన వర్గానికి చెందిన తనకు రాజ్యసభ సీటు ఇచ్చిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుకు పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ కు వారు కృతజ్ఞతలు తెలిపారు. అమ్మ వారి ఆలయానికి తను 2012 లో వచ్చాను అన్నారు. అప్పటి నుండి నేను ఆలయానికి వస్తుంటానని తెలిపారు.,అనంతరం అమ్మ వారి చిత్ర పటాన్నీ ఆలయ అధికారులు అందజేశారు..

## ఆదూరుపల్లి లో అంగన్వాడీ పిలుస్తోంది



**చేజర్ల జూన్ 10 (వార్తాప్రభ)** మండలంలోని ఆదురుపల్లి గ్రామం నందు అంగన్వాడీ పిలుస్తుంది కార్యక్రమం బుధవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఎం పద్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మూడు సంవత్సరాలు నిండిన పిల్లలందరిని అంగన్వాడీ కేంద్రానికి పంపించాలని తల్లులందరికీ అవగాహన కల్పించారు. అంగన్వాడీ కేంద్రంలో పిల్లల యొక్క సమగ్ర అభివృద్ధికి తోడ్పాటుగా ఆటపాటల ద్వారా విద్య నేర్పిస్తూ వారి యొక్క పోషక పదార్థాలు ఉండే ఆహారం పట్ల శ్రద్ధ వహించాలి అన్నారు. పిల్లలకు మంచి పోషకాహారం పంపిణీ చేస్తూ ఆటపాటల ద్వారా విద్యను నేర్పించి వారి యొక్క సమగ్రాభివృద్ధికి అంగన్వాడీ కార్యకర్తలు కృషి చేస్తారని తల్లులందరికీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు పి కృష్ణవేణి బి.లావణ్య పాల్గొన్నారు.

## సి.పి.ఐ.రాష్ట్ర శిక్షి ణా తరగతులు ప్రారంభం లిలిప్రారంభించిన కామ్రేడ్ ఈడుపుగంటి నాగేశ్వరరావు..





**పెనుగంచిప్రోలు, జూన్ 10( వార్త ప్రభ )** భారత కమ్యూనిస్ట్ పార్టీ (సీపీఐ )రాష్ట్ర శిక్షణ శిబిరాన్నీ బుధవారం జాతీయ కమ్యూనిస్ట్ పార్టీ నాయకులు మాజీ కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ ఈడుపు గంటి నాగేశ్వర రావు ప్రారంభించారు., ఈ సభకు భారత కమ్యూనిస్టు పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఈశ్వరయ్య మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో ఐదు రోజులపాటు విద్యా వైద్య రాజకీయ శిక్షణ శిబిరమును ఆంధ్రప్రదేశ్ ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలు లో ని స్నేహా గార్డెన్ లో ఏర్పాటు చేశామని అన్నారు. ఈ శిక్షణ తరగతుల్లో సామాజిక ఆర్థిక రాజకీయ సాంఘిక సాంస్కృతికపరమైన అంశాల మీద దేశంలో రాష్ట్రంలో వచ్చే రాజకీయ పరిణామాలపై ప్రపంచ వ్యాప్తంగా ప్రజలపై జరుగుతున్న సామ్రాజ్యవాద దాడులు శాసిజం యొక్క విషపు కోరలు ఏ పద్ధతుల్లో విజృంభిస్తున్నాయో ప్రజల జీవన సైలని ఏ విధంగా దెబ్బతీస్తున్నాయో ఏ విధమైన అంతరాలను కలిగిస్తున్నాయో అనేక అంశములపై శిక్షణ తరగతుల్లో మార్క్ లిస్ట్ మహోపాధ్యాయులు నిష్ణాతులైన అధ్యాపకులు పాల్గొని విశ్లేషిస్తారని అన్నారు. ఈ శిక్షణ తరగతులు 28 జిల్లాల నుంచి కమ్యూనిస్టు పార్టీ పిల్లర్స్ జిల్లా కార్యవర్గ సభ్యులు రాష్ట్ర సమితి స్థాయిలో ఈ శిక్షణ చంపినాన్ని ఏర్పాటు చేశామని ఈ సందర్భంగా తెలియజేశారు. అలాగే ఈ శిబిరాని ప్రారంభించిన ఈ డుపు గంటి నాగేశ్వర రావు మాట్లాడుతూ ఈ శిక్షణ తరగతులు ఈ రోజు నుండి ఆరు రోజులు పాటు కొనసాగుతుందని హాజరైన ప్రతి ఒక్క రు ఏంతో శ్రదగా ఈ క్లాసులు విన్నీ ప్రజలకు వివరించండన్నారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రైతాం గ పోరాటంలో రక్షణ తుపాకు లాంటి తెలంగాణ ఉద్యమానికి కంచు కోటలుగా తిరువూరు, నందిగామ, గుంటూరు, జిల్లా లలో మాచర్ల ప్రాంతం గాని ఉండేవి అన్నారు, ఇన్ని పోరాటాలు సాధించి పాక్షిక విజయాలు కమ్యూనిస్ట్ పార్టీ సాధించింది అన్నారు. ఒక్కొక్క సమయంలో మాజీ ఎమ్మెల్యే పిల్లల మర్రి వెంకటేశ్వర్లు తదితరులు ఎమ్మెల్యే గా ఎన్ని కయ్యారని ఈ సందర్భంగా తెలియ జేశారు. పెట్టు బడిదారీ జవాబుదారి విధానం కుల దారిత ప్రాంతీయ పార్టీ లు ఏర్పడం వల్ల కమ్యూనిస్ట్ పార్టీ ప్రాచుర్యం తగ్గిందన్నారు, కాంగ్రెస్ కాకుండ అనేక పార్టీ లు రావడం ద్వారా ఈ శ్రేణులు కమ్యూనిస్ట్ పార్టీ లను ఆకట్టు కూన్నారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీపీఐ సహాయ కార్యదర్శి జీ.వి సత్యనారాయణ, జాతీయ సీపీఐ కార్యవర్గ సభ్యులు అక్కినేని వనజ, రాష్ట్ర సీపీఐ నాయకులుముప్పాల నాగేశ్వ ర రావు, ఎన్ టీ ఆర్ జిల్లా కమ్యూనిస్టార్టీ కార్యదర్శి దోనే పూడి శంకర్,సిని యర్ సీపీఐ నాయకులు వలం కొండ బ్రాహ్మం, మండల సీపీఐ కార్యదర్శి కనకపుడి బాబురావు, మాజీ ఎంపిపి పొన్నం నరసింహారావు, పద్మాల వెంకటేశ్వరరావు, చల్లాల శివా జీ,తదితరులు పాల్గొన్నారు..ముందుగా అరుణ పాతా కాని సీనియర్ సీపీఐ నాయకులు వలం కొండ బ్రాహ్మం ఎగ్గురా వేయగా ప్రజా నాట్య మండలి నాయకులు ఆర్ పిచ్చయ్య బృందం విప్లవ గేయాలతో ఈ సభను అలరింప జేశారు...

## చిత్రకళలో ప్రథమ బహుమతి సాధించిన సుబ్బరాయుడు





**అనుమసముద్రంపేట జూన్ 10 (వార్తా ప్రభ)** ఏఎస్‌పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డ్రాయింగ్ మాస్టర్‌గా విధులు నిర్వహిస్తున్న పోలిశెట్టి సుబ్బారాయుడు బుధవారం విజయవాడలో సంస్కార భారతి నిర్వహించిన చిత్రకళ పోటీలో ప్రథమ బహుమతి సాధించారు. "వందేమాతరం--చిత్రార్చన" అనే అంశంపై రూపొందించిన చిత్రానికి ఈ అవార్డు లభించింది. ఈ సందర్భంగా ఆయనను సంస్కార భారతి నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. తనకు ప్రోత్సాహం అందించిన నిర్వాహకులు పాఠశాల యాజమాన్యం సహ ఉపాధ్యాయులకు డ్రాయింగ్ మాస్టర్ సుబ్బారాయుడు కృతజ్ఞతలు తెలిపారు.

## 71 వ రోజు చలివేంద్రం లో సబ్జా వాటర్ పంపిణి చేసిన ఎస్సై మణికంఠ



**జగ్గయ్యపేట జూన్ 10 (వార్తప్రభ)** ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జగ్గయ్యపేట పురుషుల విభాగం, మహిళా విభాగం సంయుక్త ఆధ్వర్యంలో వంద రోజుల చలి వేంద్రం కార్యక్రమం లో భాగంగా బుధవారం నాడు నవకళ క్లాత్ షోరూం ప్రక్కన తుమ్మేపల్లి సాయిచంద్ ఖాళీ స్థలం వద్ద కోళ్ల దీప్త జన్మదినం సందర్భశీ గా సహకారంతో సబ్జా వాటర్ పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి చిల్లకలు ఎస్సై -2 మణికంఠ చేతుల మీదగా పంపిణి చేశారు. ఈ కార్యక్రమం లో ఐ వి ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాకరపర్తి సోమేశ్వరరావు, జిల్లా కార్యదర్శి పెనుగొండ రామకృష్ణ, రాయపూడి రమేష్, పట్టణ వైస్ ప్రెసిడెంట్ స్వామి కృష్ణారావు, మహిళా విభాగం నేతలు రాయపూడి నాగలక్ష్మి, వీరవల్లి ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ జీవితానికి కొత్త భాషను నేర్పిన దర్శకుడు భారతీరాజా

భారతీయ చలనచిత్ర రంగానికి, ముఖ్యంగా తమిళ, తెలుగు చిత్ర పరిశ్రమలకు ఎనలేని సేవలు అందించిన దిగ్గజ దర్శకుడు, నటుడు భారతీరాజా. గ్రామీణ నేపథ్యం, మట్టి వాసన, ప్రకృతి అందాలు, సామాన్య మనుషుల భావోద్వేగాలను వెండితెరపై అద్భుతంగా ఆవిష్కరించిన దర్శకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. సినీ దిగ్గజం భారతీరాజా గత కొంతకాలంగా వృద్ధాప్య, అనారోగ్య సమస్యలతో బాధపడుతూ 2026 జూన్ 10 బుధవారం ఉదయం తన 84వ ఏట కన్నుమూశారు. గత ఏడాది ఆయన కుమారుడు మనోజ్ కుమార్ హఠాన్మరణం చెందడం ఆయనను మానసికంగా ఎంతో కుంగదీసింది.

**సౌత్ సినిమా చరిత్ర చూస్తే, కొందరి పేర్లు కేవలం దర్శకులుగా కనిపించవు..** ఒక శకాన్నే మార్చేసిన సృష్టికర్తలుగా కనిపిస్తారు. ఆ జాబితాలో ఎప్పుడూ ముందు వరుసలో ఉంటారు డైరెక్టర్ భారతీరాజా. ఆయనే సినిమాను స్టూడియో గోడల నుంచి పల్లెటూరి మట్టి వాసన వీచే పొలాల వైపు నడిపించిన విప్లవకారుడు. కన్నడ దర్శకుడు పుట్టన్న కనగళ్ వద్ద అసిస్టెంట్‌గా కెరీర్ ప్రారంభించారు. 1977లో తమిళంలో వచ్చిన '16 వయతినిలే' చిత్రంతో దర్శకుడిగా మారారు. ఈ సినిమా అప్పట్లో ఒక సంచలనం. అదే చిత్రాన్ని తెలుగులో శ్రీదేవి, చంద్రమోహన్‌లతో లి'పదహారేళ్ళ వయసు'లిగా రీమేక్ చేసి ఇక్కడా భారీ విజయాన్ని అందుకున్నారు. తె ఆయన దర్శకత్వం వహించిన 'సీతాకోకచిలుక', 'కొత్త జీవితాలు', 'ఆరాధన', 'జమదగ్ని' వంటి సినిమాలు తెలుగు ప్రేక్షకులను ఎంతగానో అలరించాయి. సినిమా రంగానికి ఆయన చేసిన కృషికి గానూ భారత ప్రభుత్వం, చిత్ర పరిశ్రమల నుండి ఎన్నో అత్యున్నత పురస్కారాలు లభించాయి. భారత ప్రభుత్వ ప్రతిష్టాత్మక పద్మశ్రీ అవార్డు తో పాటు కెరీర్‌లో మొత్తం 6 జాతీయ చలనచిత్ర అవార్డులు అందుకున్నారు. .'సీతాకోకచిలుక' సినిమాకు ఉత్తమ తెలుగు చిత్రంగా జాతీయ అవార్డుతో పాటు, ఆయనకు ఉత్తమ దర్శకుడిగా నంది అవార్డు లభించింది.కేవలం దర్శకుడిగానే కాకుండా, పలు చిత్రాలలో వైవిధ్యమైన పాత్రల్లో నటించి నటుడిగానూ మెప్పించారు.

**భారతీరాజా..** భారతీయ సినీ ప్రపంచంలో గ్రామీణ జీవితానికి కొత్త భాషను నేర్పిన దర్శకుడు. పల్లె అందం, అక్కడి మనుషుల స్వచ్ఛమైన ప్రేమ, వారి అనుబంధాలు – ఆనందాలు, బాధలు – భావోద్వేగాలను ఎంతో సహజంగా వెండితెరపై ఆవిష్కరించారు. ఆయన తెరకెక్కించిన ప్రతి సినిమా మట్టివాసనతో నిండిన ఓ జీవనరాగంలా అనిపిస్తుంది. ప్రేమను కవిత్వంగా, బంధాలను హృద్యంగా, ప్రకృతిని పాత్రగా మలిచిన ఆయన చిత్రాలు ప్రేక్షకుల మనసుల్లో చెరగని ముద్ర వేశాయి. అందుకే భారతీరాజా కేవలం ఒక దర్శకుడు కాదు... భావోద్వేగాలకు దృశ్యరూపమిచ్చిన ఓ గొప్ప కథకుడు. నేడు ఆయన భౌతికంగా దూరమయ్యారు.

**సహాయ దర్శకుడిగా మొదలై :** 1941 జులై 17న తేని జిల్లా అల్లి నగరం గ్రామంలో జన్మించిన భారతీరాజా అసలు పేరు చిన్నసామి పెరియమాయ తేవర్. చిన్నప్పటినుంచే కళలపై ఆసక్తి ఉన్నప్పటికీ, సినిమా రంగంలోకి రావడం సులభం కాలేదు. కన్నడ దర్శకుడు పుట్టణ్ణ కనగల్, పి.పుల్లయ్య వంటి దిగ్గజాల వద్ద సహాయ దర్శకుడిగా పనిచేసి సినిమాలో మెలకువలు నేర్చుకున్నారు. అలా ఆయన ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు. '16 ఏళ్ల వయసు'తో సినీ సంప్రదాయాన్ని తిరగరాసి 1977లో వచ్చిన '16 వయతినిలే' (తెలుగులో 'పదహారేళ్ల వయసు' పేరుతో రీమేక్ అయ్యింది) సినిమాతో భారతీరాజా దర్శకుడిగా పరిచయమయ్యారు. అప్పటివరకు కేవలం స్టూడియో సెట్టింగులకే పరిమితమైన తమిళ సినిమాను నిజమైన పల్లెటూరి లొకేషన్లలోకి తీసుకెళ్లి సరికొత్త ట్రెండ్‌కు శ్రీకారం చుట్టారు. ఎలాంటి మేకప్ లేకుండా హీరోలను చూపించడం, ఎలాంటి అదనపు సొగసుల జోలికి వెళ్లకుండా సహజంగా ఉన్న అమ్మాయిలను హీరోయిన్లుగా పరిచయం చేయడంతో అప్పటి సినీ సంప్రదాయాలను తిరగరాశారు.

**తెలుగులోనూ తనదైన ముద్ర :** కేవలం గ్రామీణ చిత్రాలకే పరిమితం కాకుండా, 'సిగప్పు రోజాక్కల్' (తెలుగులో ఎర్ర గులాబీలు) వంటి సైకో థ్రిల్లర్ చిత్రాలతో తన బహుముఖ ప్రజ్ఞను చాటుకున్నారు. తెలుగులో ఆయన దర్శకత్వం వహించిన 'సీతాకోకచిలుక' (1981) చిత్రం అప్పట్లో పెను సంచలనం సృష్టించింది. కుల వివక్షకు వ్యతిరేకంగా ఆయన తీసిన 'వేదం పుదిదు' సినిమా సమాజంలో పెద్ద చర్చకు దారితీసింది. రాధిక, రాధ, రేవతి, కార్తీక్, విజయశాంతి వంటి ఎందరో నటీనటులను ఆయనే వెండితెరకు పరిచయం చేశారు. భారతీరాజా తన సినిమాల్లో ఎక్కువగా పల్లెటూరి కథలనే చూపించేవారు. మట్టివాసనను వెండితెర పైకి తెచ్చిన దర్శకుడిగా ఆయనకు పేరుంది. హీరోయిన్లను మేకప్ లేకుండా స్వచ్ఛంగా చూపించేవారు. దీని వెనుక కారణాన్ని ఆయన ఓ సందర్భంలో తనదైన చతురతను జోడించి చెప్పారు. "నేను ఒకమ్మాయితో ప్రేమలో పడ్డా. ఆమెను వెతుక్కుంటూ వెళ్తుంటా. ఆశ్చర్యంగా ప్రతిసారీ ఆమె నాకు పల్లెల్లోనే కనిపిస్తోంది. ఆమె చాలా అందంగా ఉంటుంది. ఆమె ఎవరో కాదు 'ప్రకృతికాంత'. ఆమె అందానికి ముగ్ధుడినయ్యా. అందుకే కెమెరా పట్టుకుని ఆ అందాన్ని వెతుక్కుంటా" అంటూ పల్లెలపై తన ప్రేమను వ్యక్తపర్చారు.

**పురస్కారాల పంట :** భారతీరాజా ప్రతిభకు ఎన్నో అవార్డులు దాసోహమన్నాయి. ఆయన తన కెరీర్‌లో దాదాపు 40 చిత్రాలకు దర్శకత్వం వహించి, 'ఇయక్కునార్ ఇమయం (దర్శక శిఖరం)' అనే బిరుదును పొందారు. వివిధ విభాగాల్లో మొత్తంగా 6 జాతీయ చలనచిత్ర అవార్డులను అందుకున్నారు. ఇందులో తెలుగు చిత్రం 'సీతాకోకచిలుక'కు ఉత్తమ ప్రాంతీయ చిత్ర అవార్డు కూడా ఉంది. సినీ రంగానికి ఆయన చేసిన సేవలను గుర్తిస్తూ 2004లో భారత ప్రభుత్వం 'పద్మశ్రీ' పురస్కారంతో గౌరవించింది. వీటితో పాటు 4 ఫిలింఫేర్ అవార్డులు, 6 తమిళనాడు రాష్ట్ర అవార్డులు, నంది అవార్డులను ఆయన సొంతం చేసుకున్నారు. ఆయన కేవలం దర్శకత్వానికే పరిమితం కాకుండా నటుడిగానూ అలరించారు. 'ఆయుధ ఎళుతు', 'పాండియనాడు', 'తిరుచిత్రంబలమ్' (తిరు), గతేడాది వచ్చిన విజయ్ సేతుపతి 'మహారాజా' చిత్రాల్లో కీలక పాత్రలు పోషించి మెప్పించారు. మోహన్‌లాల్ 'తుడరుమ్'లో చివరిసారి తెరపై కనిపించారు. అలాగే ఆయన నటించిన 'పులవర్' చిత్రం ఇంకా విడుదల కావాల్సిఉంది. ఇదే నటుడిగా ఆయనకు చివరి సినిమా.



**–ఇస్కా రాజేష్ బాబు,**
**ఫ్రీ లాన్స్ జర్నలిస్ట్,**
**96520 39780**

# ఉచిత దంత వైద్య శిబిరం

**గన్నవరం,జూన్ 10 (వార్తాప్రభ) :** పొట్టిపాడు మరియు పరిసర గ్రామ ప్రజలకు విజ్ఞప్తి ది 11-6-2026 అనగా గురువారం ఉదయం తొమ్మిది గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు. డాక్టర్ సుధా. నాగేశ్వరరావు సిద్ధార్థ దంత వైద్య కళాశాల చిన్న అవుటపల్లివారు పొట్టిపాడు కోపరేటివ్ బ్యాంక్ నందు ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు. ఈ ఉచిత దంత వైద్య శిబిరం నందు పుచ్చిపోయిన పళ్ళను తొలగించుట, పళ్ళు క్లీనింగ్, పన్ను సిమెంట్ ఫీలింగ్ చేయబడును. బీపీ షుగర్ చూసి వారికి మందులు ఉచితముగా పంపిణీ చేయబడును కావున పొట్టిపాడు మరియు పరిసర గ్రామ ప్రజలు ఈ సదవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాల్సిన దిగా వారు ఓ ప్రకటన లో విజ్ఞప్తి చేశారు.

# యోగాతో ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యం-జిల్లా కలెక్టర్ డీకే బాలాజి





**గుడివాడ ఎన్టీఆర్ స్టేడియంలో ఆటో, లారీ అసోసియేషన్ థీమాటిక్ యోగా ప్రదర్శన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, స్థానిక శాసనసభ్యుడు వెనిగండ్ల రాము, జాయింట్ కలెక్టర్ ఎం నవీన్, రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, అధికారులు, పట్టణ పౌరులు..**

**గుడివాడ,జూన్ 10 (వార్తాప్రభ) :** ప్రజలకు వ్యాధులు వచ్చిన తర్వాత చికిత్స అందించడం కంటే, వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం ఎంతో ముఖ్యమని, అది యోగా ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి పేర్కొన్నారు. అంతర్జాతీయ 12వ యోగా దినోత్సవం -2026 వేడుకల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర - 2026 కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉదయం గుడివాడలోని ఎన్టీఆర్ స్టేడియంలో లారీ, ఆటో డ్రైవర్ల అసోసియేషన్ ఇతివృత్తంతో భారీ సామూహిక యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, గుడివాడ నియోజకవర్గ శాసనసభ్యుడు వెనిగండ్ల రాము, రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్, గుడివాడ ఆర్డీవో జి. బాలసుబ్రమణ్యం తదితరులు పాల్గొని ప్రజలతో కలిసి యోగాసనాలు వేశారు. స్టేడియం వేదికపై నుంచి యోగా శిక్షకులు రెబ్బా పోతన శాస్త్రి, శ్రీనివాస్ యోగాసనాలు వేసే విధానాన్ని ప్రదర్శిస్తూ వారిచేత ఆసనాలు చేయించారు. అనంతరం యోగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం వరుసగా రెండో సంవత్సరం కూడా యోగాంధ్ర కార్యక్రమాన్ని అదే ఉత్సాహంతో కొనసాగిస్తోందన్నారు. ప్రజలు ఆరోగ్యవంతంగా ఉండేలా చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అందుకు యోగా అత్యుత్తమ సాధనమని ప్రభుత్వం గుర్తించి యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. యోగా వల్ల ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా, భవిష్యత్తులో వైద్య ఖర్చులు గణనీయంగా తగ్గుతాయని, ఆరోగ్యంగా ఉండటం ద్వారా లక్షలాది రూపాయలను ఆదా చేసినట్టేనని కలెక్టర్ పేర్కొన్నారు. శాసనసభ్యుడు వెనిగండ్ల రాము మాట్లాడుతూ యోగా ఆరోగ్యవంతమైన జీవనానికి మార్గదర్శకమని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ప్రతి రోజు యోగాతోనే తన దినచర్యను ప్రారంభిస్తారని, ఆయన ఆరోగ్యంగా, చురుకుగా ఉండటానికి యోగానే ప్రధాన కారణమని చెప్పారు. యోగా క్రమం తప్పకుండా చేస్తే ఉత్సాహం, ఏకాగ్రత, పనితీరు పెరుగుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్ మనోహర్ రావు, ఎన్టీఆర్ స్టేడియం కమిటి మాజీ చైర్మన్ లంకా దాసరి ప్రసాద్, ఆయుష్ శాఖ అధికారి డాక్టర్ వాహిని, పర్యాటకశాఖ అధికారి రామ్ లక్ష్మణరావు, సాంఘిక సంక్షేమ శాఖ సంచాలకులు షేక్ షాహిద్ బాబు, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారిణి ఝాన్సీ లక్ష్మి, తదితర ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, లారీ, ఆటో డ్రైవర్ల సంఘాల ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, యోగా శిక్షకులు, యువత, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# భారత్ అభివృద్ధికి చిరునామా.. ప్రధాని నరేంద్ర మోదీ పాలన..

- గుడివాడ బిజెపి కార్యాలయంలో ప్రధాని నరేంద్ర మోదీ 12 ఏళ్ళ రికార్డు పాలన వేడుకలు, ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, కూటమి నాయకులచే కేక్ కటింగ్ కార్యక్రమం..





**గుడివాడ,జూన్ 10 (వార్తాప్రభ) :** భారత ప్రధాని నరేంద్ర మోడీ 12 సంవత్సరాల ప్రజాపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా పట్టణంలోని పార్టీ ఆఫీస్ నందు గుడివాడ పట్టణ శాఖ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి బిజెపి నాయకులు మరియు కూటమి నాయకులు కార్యకర్తలు విజయోత్సవాలు జరుపుకున్నారు. తొలుత నరేంద్ర మోడీ సుపరిపాలన 12 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భముగా స్థానిక మెయిన్ రోడ్డులో వేంచేసియున్న శ్రీ విఘ్నేశ్వరస్వామి వారి దేవస్థానమందు ఆయన పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించటం జరిగినది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, స్టేట్ ఆక్వా బోర్డు మెంబర్ గుత్తికొండ శ్రీ రాజబాబు, కృష్ణా జిల్లా ఉపాధ్యక్షులు సూరే లక్ష్మీనారాయణ లు మాట్లాడుతూ భారతదేశం నరేంద్ర మోడీ పాలనకు ముందు పాలన తర్వాత అనే విధంగా ప్రజలు మాట్లాడుకుంటున్నారని, ఆయన ఆధ్వర్యంలో భారత్ వెలిగిపోతుందని, రానున్న రోజుల్లో మరింతగా భారతదేశం యొక్క ప్రాధాన్యత ప్రపంచంలో అగ్రస్థానంలో నిలబడుతుందని అది బిజెపి పరిపాలనలోనే సాధ్యమవుతుందని దేశం వ్యవసాయ రంగం, పారిశ్రామిక రంగం, విద్యారంగం, వైద్యరంగం, రైల్వేలు, రక్షణ రంగం, ఇలా అన్ని రంగాల యందు ముందంజలో ఉందని టెక్నాలజీలో కూడా భారత్ దూసుకుపోతుందని భారత ప్రజల కలలను సాకారం చేసేందుకు నరేంద్ర మోడీ గారు కనీసం ఇంకో పది సంవత్సరాలు ప్రధానమంత్రిగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా ఉపాధ్యక్షులు అంగడాల సతీష్, జనసేన గుడివాడ నియోజకవర్గ ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, బిజెపి గుడివాడ నియోజకవర్గ ఎస్ఐఆర్ ఇంచార్జ్ యర్రపోతు అర్జున్, విఘ్నేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ సాయన రాజేష్, జిల్లా మాజీ ఉపాధ్యక్షులు, వలపర్ల వెంకటేశ్వరరావు, లింగం చిట్టిబాబు, పట్టణ అధ్యక్షులు మాచర్ల రామకృష్ణ, మహిళా మోర్చా నాయకురాలు శలంకాయల లీలా కుమారి, బోనం గోపిక లు శాలిని, ఓ.బి.సి ముఖ్య జిల్లా ఉపాధ్యక్షులు మాకాని జనార్ధన్, కొత్త వెంకట చలపతిరావు, యువమోర్చే జిల్లా కార్యదర్శి గాదంశెట్టి ఫణికుమార్, కొత్త కిరణ్, యువ మోర్చా పట్టణ అధ్యక్షులు సాయి తిరుపాలు గుప్తా, దేవరపల్లి వెంకటేష్ (చిన్న), ఓబీసీ మోర్చ జిల్లా నాయకులు అంకమరాజు, గంజి చక్రధర్, షేక్ కరీం, మచ్చ చంటి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కళింగులకు మరిన్ని అవకాశాలు కల్పించాలి..

- కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజు, కళింగ ఐక్య సేవాసంఘం కృష్ణాజిల్లా గౌరవాధ్యక్షుడు సూర నరసింహారావు లు..





**గుడివాడ,జూన్ 10 (వార్తాప్రభ) :** కళింగ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజు కళింగ ఐక్య సేవా సంఘం కృష్ణా జిల్లా గౌరవ అధ్యక్షులు సూర నరసింహారావు లు రాజీవ్ రంజన్ మిశ్రా డెడికేటెడ్ దీ. జ కమిషన్ చైర్మన్ "ట్రిపుల టెస్ట్" వారిని బుధవారం మచిలీపట్నం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేము కళింగ యుద్ధంలో ఓడిపోయిన తర్వాత ఒరిస్సా, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో డీనోటిఫైడ్ యాక్ట్ లో ఉన్న మేము ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఉమ్మడి కృష్ణాజిల్లా, గుంటూరు జిల్లా, నెల్లూరు జిల్లా,ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో వలస వచ్చి బ్రతుకుతున్నాము. ఇక్కడ మాకు ఆర్థిక పరిస్థితి సరిగ్గా లేదు సామాజికంగా మేము కష్ట జీవులము కార్మికులము మా సామాజిక వర్గంలో ఉన్నత విద్య ఉద్యోగాలు చాలా తక్కువ.. రాజకీయంగా మా సామాజిక వర్గానికి అనగా విజయవాడ కార్పొరేషన్, గుడివాడ మున్సిపాలిటీ, మచిలీపట్నం మున్సిపాలిటీ, జడ్పిటీసి, పంచాయతీలలో మిగతా జిల్లాల్లో తగిన ప్రాధాన్యత లేక మేము ఇబ్బంది పడుతున్నాము. అలాగే అన్ని బీసీ సామాజిక వర్గాలకి ఆర్థికంగా, సామాజికంగా, విద్య, ఉద్యోగ, పరిస్థితులు అభివృద్ధి జరగాలంటే జనాభా దామాషా పద్ధతుల ప్రకారం ప్రతి బీసీ సామాజిక వర్గానికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కోరడం జరిగింది.

# హిందూ స్మశాన వాటిక రహదారి కొరకు విజ్ఞప్తి



**విస్సన్నపేట,జూన్ 10 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో కొర్లమండ గ్రామంలోని ఎర్రకుంట చెరువు పొలిమేరలో బీసీ కుటుంబాలు ఉపయోగించుకున్నట్టు ఉన్న స్మశాన వాటికకు ఆక్రమణలో ఉన్న రహదా రిని విడగొట్టి సౌకర్యం కల్పించాలని మండల తాసిల్దార్ కే లక్ష్మి కళ్యాణి కి మండల టిడిపి పార్టీ అధ్యక్షులు రాయల సుబ్బారావు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో కొర్లమండ టిడిపి సీనియర్ నాయకులు కే రాజా మాట్లాడుతూ రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో రహదారి విడగొట్టి అందిస్తే తాము రోడ్డు ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. మలెం పల్లి వెంకటేశ్వరరావు, తుమ్మల పల్లి అనిల్ దక్కలు పాల్గొన్నారు

# చారిత్రక దేవాలయాల్లో ప్రధాని మోదీ పేరిట బిజేపి శ్రేణుల పూజలు



**ఘంటసాల/అవనిగడ్డ,జూన్ 10 (వార్తాప్రభ) :** భారత ప్రధాని మోదీ నాయకత్వంలో బిజెపి పరిపాలనకు 12 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఘంటసాల మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో ఘంటసాల మండలం లోని చారిత్రక దేవాలయాల్లో బిజెపి శ్రేణులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఘంటసాల లోని శ్రీ బాలపార్వతి సమేత జలధీశ్వరస్వామీ వారి, శ్రీకాకుళంలోని శ్రీ కాకుళేశ్వర స్వామి వారి దేవాలయాలలో బుధవారం ప్రధాని నరేంద్ర మోదీ పేరున అభిషేకాలు, ప్రత్యేక పూజలు జరిపించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు. బిజెపి ఘంటసాల మండల అధ్యక్షులు తాళ్లూరి ఫణి హరి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి అగ్నిహోత్రం వంశీ, టిడిపి నాయకులు జడ్ పి మాజీ వైస్ చైర్మన్ గొర్రెపాటి వెంకట రామకృష్ణ, మాజీ ఎంపిటిసి ఆత్కూరి సీతారామరాజు, జనసేన నాయకులు యార్ల శ్రీకాంత్, బిజెపి నాయకులు వేమూరి బాబూ రాజేంద్రప్రసాద్, ఘంటసాల కృష్ణ మోహన్, పిట్టా శివరామ కృష్ణ ప్రసాద్, తుమ్మల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. అర్చకులు చావలి కృష్ణ, దాలిపర్తి చలపతి పూజాకార్యక్రమాలను నిర్వహించిన వారిలో ఉన్నారు.

# గ్రామీణ వృత్తిదారులకు మెయిల్ క్రిష్ణారెడ్డి చేయూత...





**గుడ్లవల్లేరు,జూన్ 10 (వార్తాప్రభ) :** పల్లెల్లోని గ్రామీణ వృత్తిదారులకు మెయిల్ సంస్థ అధినేత పురిటిపాటి వేంకట క్రిష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల ఆర్థిక సహకారంతో చేయూతను అందిస్తున్నారని ఆ సంస్థ ప్రతినిధులు చింతయ్య, రఘురాం తెలిపారు. మండలంలోని పి4 ప్రాజెక్ట్‌లో భాగంగా మార్గదర్శి మెయిల్ సంస్థ అధినేత క్రిష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల సహకారంతో ఏపీ ఎంఏఎస్ ఆధ్వర్యంలో గుడ్లవల్లేరు మండలం పరిధిలోని దోకిపర్రు గ్రామానికి చెందిన వీరి కుటుంబాలకు మేలు చేకూరుస్తున్నారని పేర్కొన్నారు. ఆ గ్రామానికి చెందిన తానేటి తాతారావుకు రూ. 70వేల విలువైన గేదెల యూనిట్‌ను జీవనోపాధి సహాయంగా అందజేయడం జరిగింది. అలాగే పోలిమెట్ల నాగమల్లేశ్వరి రూ. 42,300 విలువగల గొర్రె పిల్లలను జీవనోపాధి సహాయంగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా బంగారు మిత్ర గంగాభవాని, టీఓటీ జయశ్రీ, నవీన్ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. జీవనోపాధి సహాయం ద్వారా కుటుంబాల ఆర్థిక పరిస్థితి మెరుగుపడి, స్థిరమైన ఆదాయ వనరులు ఏర్పడతాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. లబ్ధిదారుల కుటుంబ సభ్యులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, ఈ సహాయం తమ జీవనోపాధి అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని తెలిపారు. మెయిల్ క్రిష్ణారెడ్డి చేపట్టిన ఈ కార్యక్రమం వారి కుటుంబాలకు ఆనందకరమైన చిరస్మరణీయమైన ఘట్టంగా నిలిచింది.

# అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి..



**చల్లపల్లి/అవనిగడ్డ,జూన్ 10 (వార్తాప్రభ) :** అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి చెందిన ఘటన బుధవారం చల్లపల్లిలో వెలుగుచూసింది. చల్లపల్లి ఆటోనగర్ డ్రైనేజీ కల్వర్టు పై మహిళ మృతదేహాన్ని బుధవారం ఉదయం స్థానికులు గుర్తించడంతో స్థానికంగా కలకలం రేగింది. మృతురాలు వక్కలగడ్డ గ్రామానికి చెందిన గుంటూరు నవభారతి (45)గా గుర్తించారు. స్థానికంగా కలకలం రేపిన ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. వక్కలగడ్డకు చెందిన నవభారతి మంగళవారం రాత్రి నుండి కనిపించక పోవడంతో కుటుంబ సభ్యులు ఆమె ఆచూకీ కోసం గాలించారు. ఈ క్రమంలో బుధవారం ఉదయం చల్లపల్లి ఆటో నగర్ డ్రైనేజీ కల్వర్టు పై గుర్తుతెలియని మహిళ మృతదేహం ఉన్నట్లు తెలియడంతో పరిశీలించిన కుటుంబ సభ్యులు మృతురాలు నవభారతిగా గుర్తించారు. మృతురాలి భర్త ఉయ్యూరు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కుటుంబ కలహాల నేపథ్యంలో అల్లుడే ఆమెను హతమార్చి కల్వర్టుపై పడవేసి ఉండొచ్చన్న ఊహాగానాలు వెలువడుతున్నాయి. నిజానిజాలు దర్యాప్తులో వెలుగుచూడాల్సి ఉంది.

# సీఐ కుమార్తె చతుర శ్రీ కి శుభాశీస్సులు అందించిన ఎంఎల్ఏ సహా ప్రముఖులు



**చల్లపల్లి/అవనిగడ్డ,జూన్ 10 (వార్తాప్రభ) :** చల్లపల్లి సీఐ కోవిలపు ఈశ్వరరావు – రోజా కుమారి దంపతుల కుమార్తె చతురశ్రీ నూతన వస్త్ర బహుకరణ వేడుక ను పురస్కరించుకుని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కొనకళ్ళ జగన్నాధరావు (బుల్లయ్య) లతో పాటు పలువురు అధికార అనధికార ప్రముఖులు విచ్చేసి చిన్నారి చతురశ్రీకి శుభాశీస్సులు అందించారు. బుదవారం స్థానిక శారదా గ్రాండియర్ ఫంక్షన్ హాల్ లో ఆహ్లాదకర వాతావరణంలో జరిగిన వేడుకలో స్థానిక ప్రముఖులతో పాటు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొని చిన్నారి చతురశ్రీ కి ఆశీస్సులు అందించారు.

# నల్లగొండలో ఎన్టీఆర్ విగ్రహం దగ్ధం...

- పెట్రోల్ పోసి నిప్పంటించిన దుండగులను అరెస్టు చేయాలి....
- టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి పాతర్ల రమేష్



**అమరావతి,జూన్ 10 (వార్తాప్రభ) :** టీడీపీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు గారి విగ్రహంపై కొందరు గుర్తుతెలియని దుండగులు పెట్రోల్ పోసి నిప్పంటించి, విగ్రహన్ని పాక్షికంగా ధ్వంసం చేసిన దుండగులపై కేసు నమోదు చేసి, వారిని అరెస్టు చేయాలని, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పాతర్లరమేష్ తెలంగాణ రాష్ట్ర డిజిపి కి నల్లగొండ ఎస్పీకి రాసిన లేఖలో పేర్కొన్నారు. అమరావతిలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నల్లగొండ జిల్లా కేంద్రంలో ఈ ఘటన చోటు చేసుకుందని. హైదరాబాద్ రోడ్డులో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి తెల్లవారుజామున గుర్తు తెలియని దుండగులు నిప్పంటించిన వారిని కఠినంగా శిక్షించాలని ఆయన ఆ లేఖలో పేర్కొన్నారు తక్ష ణమే దుండగులను గుర్తించి శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు అయితే విగ్రహానికి కావాలనే సమాజమే దేవాలయం-ప్రజలే దేవుళ్ళు అంటూ సేవ చేసిన మాజీ సీఎం ఎన్టీఆర్ పెట్టడం చాలా బాధాకరమని ఆయన అన్నారు ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# లేళ్ళగరువు రహదారి ప్రారంభం



**పెడన,జూన్ 10 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గం గూడూరు మండలం లేళ్ళ లేళ్ళగరువు గ్రామంలో 1.50 కోట్ల రూపాయలతో నిర్మించిన రోడ్డును కూటమి నాయకులతో కలిసి శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ బుధవారం ప్రారంభించారు. సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రోడ్ల వ్యవస్థ ఇతర మౌలిక సదుపాయాలు పూర్తిగా అధ్వానంగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కానీ కూటమి ప్రభుత్వం బాధ్యతలు చేపట్టిన వెంటనే ప్రాధాన్యతా క్రమంలో నిధులను మంజూరు చేసి యుద్ధ ప్రాతిపదికన ఈ అభివృద్ధి పనులను పూర్తి చేశామన్నారు.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో నియోజకవర్గవ్యాప్తంగా ప్రతి పల్లెనూ ప్రగతి పథంలో నడిపిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ఇదే సమయంలో ప్రతిపక్షాల తీరుపై తీవ్రస్థాయిలో ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మండిపడ్డారు. ముఖ్యంగా డీఎస్సీ నియామకాల విషయంలో ప్రభుత్వం అత్యంత చిత్తశుద్ధితో అడుగులు వేస్తుంటే, దాన్ని పక్కదారి పట్టించేలా ప్రతిపక్షాలు చేస్తున్న ఫేక్ ప్రచారాన్ని, తప్పుడు ఆరోపణలను ప్రజల ముందే తీవ్రంగా ఖండించారు. నిరుద్యోగుల భవిష్యత్తుతో ఆడుకుంటూ, అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ప్రతిపక్షాలు ఇలాంటి కుట్రలకు పాల్పడుతున్నాయని అయితే ప్రజలు వాటిని నమ్మే పరిస్థితుల్లో లేరని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో గోపి నాగబాబు కాసగాని శ్రీనివాస్ అన్నం హరి రామకృష్ణ పుప్పాల భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# జలధార-జలహారతి కార్యక్రమంలో నూతన అధ్యాయం

- తొలిసారిగా పూర్తిగా ప్రజా భాగస్వామ్యంతో పులివాగుకు కొత్త జీవం
- చేయిచేయి కలిపి ఇచ్చిన చేయూతతో ఫీడర్ ఛానల్ పునరుద్ధరణ
- జన జాగృతికి ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు ,జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ





**జి.కొండూరు,జూన్ 10 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా, జి.కొండూరు మండలం, పినపాక గ్రామంలో బుధవారం నిర్వహించిన "జలధార--జలహారతి" కార్యక్రమం ప్రజా భాగస్వామ్యానికి, చైతన్యానికి ప్రతీకగా నిలిచింది. కొత్త అధ్యాయానికి పునాది అయింది. జిల్లాలో తొలిసారిగా పూర్తిగా ప్రజలు, రైతుల సహకారం, సామాజిక బాధ్యతతో ఫీడర్ ఛానల్ (పులివాగు) పునరుద్ధరణ చేపట్టి నీటి ప్రవాహానికి కొత్త జీవం పోశారు. గంగదేవి చెరువు ఫీడర్ ఛానల్ పూడిక తీసే పనులను జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాదు బుధవారం సాయంత్రం ప్రారంభించారు. ప్రభుత్వానికి ప్రజలు చేయికలిపితే మంచి ఫలితాలు సాధించవచ్చని నిరూపించిన ఈ ఘటన జల వనరుల సంరక్షణలో కొత్త మైలురాయిగా నిలిచింది. ఫీడర్ ఛానల్లో మేట వేయడం, కంప బాగా పెరిగిపోవడం వల్ల నీటి ప్రవాహానికి అడ్డంకులు ఏర్పడ్డాయి. దీంతో చెరువులోకి నీటి చేరిక బాగా తగ్గింది. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం చెరువుల్లో పూర్తిస్థాయిలో నీరు నిలిచేలా జలధార జలహారతి కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా 100 రోజుల కార్యాచరణతో ముందుకుతీసుకెళ్తోంది. ఈ కార్యక్రమం స్ఫూర్తిగా తీసుకొని స్థానిక ప్రజలు మన చెరువు,మన బాధ్యతగా భావించి, ప్రభుత్వంతో కలిసి ముందడుగు వేసి ఫీడర్ ఛానల్ పూడిక తీత పనులు ప్రారంభించారు. మనుషులు పనిచేయడానికి వీల్లేకపోవడం వల్ల యంత్రం సాయంతో పనులు ప్రారంభించారు. ఈ పనుల వల్ల దాదాపు 1,200 మీటర్ల సప్లై ఛానల్ ను అభివృద్ధి చేయడం ద్వారా వచ్చే వర్షాకాలం లో చెరువు బాగా నిండటానికి దోహదం చేస్తుంది.

**ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రజల భాగస్వామ్యం తోడైతే మరింత అభివృద్ధి-ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాదు**

జలవనరుల సంరక్షణలో ప్రజల చొరవ అత్యంత కీలకమని, ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రజల భాగస్వామ్యం తోడైతే అభివృద్ధి మరింత వేగవంతమవుతుందని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాదు అన్నారు. పులి వాగు ఫీడర్ ఛానల్ పునరుద్ధరణకు ముందుకు వచ్చిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం, ప్రజలు కలిసి చేసిన ఈ మంచి పని ఓ నూతన అధ్యాయానికి నాంది పలుకుతుందని పేర్కొన్నారు.

**ఇదే స్ఫూర్తి.. మిగిలిన చోట్లా వెల్లివిరియాలి -జిల్లా కలెక్టర్ లక్ష్మీశ**

జల వనరుల సంరక్షణ, రైతులకు సాగు నీరు, భూగర్భ జలాల పెంపు లక్ష్యాలతో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా జలధార-జలహారతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ తెలిపారు. జిల్లాలోనూ 400కు పైగా చెరువుల్లో ఉపాధి హామీ అనుసంధానంతో అభివృద్ధి పనులు జరుగుతున్నట్లు వెల్లడించారు. పులివాగు ఫీడర్ ఛానల్ అభివృద్ధి పనులు శ్రామికులతో చేయడానికి వీల్లేకపోవడం వల్ల గౌరవ ఎమ్మెల్యే దార్శనికత, ఆలోచన మేరకు ప్రజాభాగస్వామ్యంతో ఈ పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఇందులో ఆయన కూడా భాగస్వామ్యమయ్యారని తెలిపారు. ఇదే స్ఫూర్తి మిగిలిని నియోజకవర్గాల్లోనూ కనిపించి జలధార-జలహారతి కార్యక్రమంలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని కోరుకుంటున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ ఎ.రాము, సమన్వయ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు,తెదేపా నాయకులు, రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# టీడీపీ కార్యాలయ నిర్మాణానికి స్థల పరిశీలన చేసిన జిల్లా అధ్యక్షుడు జ్యోతుల



**కాకినాడ, జూన్ 10 (వార్తాప్రభ) :** కాకినాడలో జిల్లా టిడిపి పార్టీ నిర్మాణం సంబంధించి ప్రభుత్వం కేటాయించిన స్థలాన్ని బుధవారం పార్టీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ సూచించారు. కాకినాడ జిల్లా కార్యాలయానికి కాకినాడ నగర రైల్వే స్టేషన్ ఎదురుగా గల పశువుల ఆసుపత్రి దగ్గరలో ఉన్న స్థలాన్ని గుర్తించి ఆ స్థలంలో పార్టీ కార్యాలయం నిర్మించేందుకు జీవో ఎమ్మెస్ నెంబర్ 340 ప్రకారం 1.45 సెంట్లు క్యాబినెట్లో ఆమోదించగా జిల్లాలో ఉన్న ఎమ్మెల్యేలు పార్టీ నాయకులు స్థలాన్ని పరిశీలించారు. త్వరలోనే రాష్ట్రంలో ఉన్న 25 జిల్లాలతో పాటు కాకినాడ జిల్లాలో కూడా పార్టీ కార్యాలయాన్ని నిర్మించేందుకు, త్వరితగతిన ప్రారంభిస్తామని జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, వనమాడి వెంకటేశ్వరరావు, వరుపుల సత్య ప్రభ, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, సీనియర్ పార్టీ నాయకులు చిక్కాల రామచంద్రరావు, పిల్లి అనంతలక్ష్మి, ఎస్వీఎస్ అప్పలరాజు, నిమ్మకాయల రంగనాథ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాచీన జీవన సూత్రాలు - ఆధునిక పరిపాలనా విలువల అద్భుత సమ్మేళనం

## విజయవాడలో 'ధర్మచక్రం' పుస్తకావిష్కరణ







**విజయవాడ(పి.ఐ.బి.),జూన్ 10 (వార్తాప్రభ) :** ప్రాచీన భారతీయ ధర్మానికి, ఆధునిక ప్రభుత్వ ఉద్యోగుల ప్రవర్తనా నియమావళికి గల అవినాభావ సంబంధాన్ని అన్వేషిస్తూ.. తపాలా శాఖకు చెందిన అసిస్టెంట్ డైరెక్టర్, రాకేష్ యల్లమెల్లి రచించిన అత్యంత విశిష్ట గ్రంథం 'ధర్మచక్రం' ఆంధ్ర ప్రదేశ్ చీఫ్ పోస్ట్‌మాస్టర్ జనరల్ మిస్ బి.పి. శ్రీదేవి చేతుల మీదుగా విజయవాడలోని ఆంధ్ర ప్రదేశ్ తపాలా శాఖ ముఖ్య కార్యాలయంలో అత్యంత వైభవంగా ఆవిష్కృతమైంది. భారత ప్రభుత్వ ఉన్నతాధికారులు మరియు తపాలా శాఖకు చెందిన ప్రముఖులు ఈ కార్యక్రమానికి విచ్చేసి, పరిపాలనలో నైతికతను, కర్తవ్య నిష్ఠను చాటిచెప్పే ఒక సరికొత్త దిక్సూచిగా ఈ పుస్తకాన్ని కొనియాడారు. ఈ సందర్భంగా చీఫ్ పోస్ట్‌మాస్టర్ జనరల్ మిస్ బి.పి. శ్రీదేవి మాట్లాడుతూ జీవిత చక్రంలో ఒక వ్యక్తి యొక్క స్థానాన్ని, అర్థాన్ని అర్థం చేసుకోవడానికి మరియు కొత్త విషయాలను తెలుసుకోవడానికి ఈ 'ధర్మచక్రం' పుస్తకాన్ని ప్రతి ఒక్కరూ తప్పకుండా చదవాలని పిలుపునిచ్చారు. పోస్ట్‌మాస్టర్ జనరల్ (కర్నూలు రీజియన్) డా. వెన్నం ఉపేందర మాట్లాడుతూ.. శ్రీరామాయణ గాథను అత్యంత సరళమైన భాషలో పరిచయం చేస్తూ, ఆ ఘట్టాలను ప్రభుత్వ ఉద్యోగ ప్రవర్తన నియమ నిబంధనలతో జోడించి, మనల్ని రామాయణ కాలంలోకి తీసుకెళ్లిన వరుస క్రమం అద్భుతమని కొనియాడారు. శ్రీరామాయణంలో లక్ష్మణుడి పాత్రను ఎంపిక చేసుకోవడం ఈ పుస్తకంలో జరిగిన ఒక గొప్ప ప్రయోగమని ఆయన ప్రశంసించారు. ఏపీసీఆర్‌డీఏ గ్రూప్ డైరెక్టర్ వెలిగోటి రాములు మాట్లాడుతూ.. రామాయణంలో ఉద్యోగుల ప్రవర్తనా నియమావళికి సంబంధించిన అంశాలను వెలుగులోకి తెచ్చే ప్రయత్నం మొట్టమొదటిసారిగా రాకేష్ గారు చేశారని హర్షం వ్యక్తం చేశారు. కేవలం విషయ సేకరణ మాత్రమే కాకుండా, దానిని ప్రెసెంట్ చేసిన (ఆవిష్కరించిన) విధానంలో కూడా ఈ రచయిత చక్కటి నేర్పు ప్రదర్శించారని, రాముడి అంతరంగం లక్ష్మణుడి కన్నా ఎవరికి ఎక్కువ తెలుసని ప్రశ్నిస్తూ.. అటువంటి లక్ష్మణుడి ద్వారా ఈ రచన మొత్తం నడిపించడం రచయిత రచన నైపుణ్యానికి తార్కాణమని శ్లాఘించారు. విజయవాడ రీజియన్ పోస్ట్ మాస్టర్ జనరల్ ఎస్ శివరాం మాట్లాడుతూ భారతీయ ధర్మం , పాశ్చాత్య ధర్మాలలో ఉన్న సూక్ష్మ విషయాలను తెలియజేశారు. రచయిత రాకేష్ యల్లమెల్లి మాట్లాడుతూ ఒక పాలకుడు ప్రజల పట్ల ఎలా ఉండాలో రామాయణం తెలియజేస్తుందని, వేల సంవత్సరాలు గడిచినా రామాయణం పాతబడలేదని . మనిషి ధర్మాన్ని అన్వేషించేంత కాలం రామాయణం సజీవంగానే ఉంటుందని అని తెలియజేశారు. ఈ పుస్తకావిష్కరణ మహోత్సవానికి విశిష్ట అతిథులుగా పోస్టల్ ఉన్నతాధికారులు వెన్నం ఉపేందర్,వెలుగోటి రాములు, గ్రూప్ డైరెక్టర్ ఎస్ శివరాం పోస్టమస్టర్ జనరల్ విజయవాడ రీజియన్ సంతోష్ నేత కైరంకొండ , అభిలాష్ పాశం , కె. శివ వేంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

**పుస్తకం ప్రత్యేకత..** 'ధర్మచక్రం' గ్రంథం పరిపాలన, నైతిక విలువల సమ్మేళనంగా రూపుదిద్దుకుంది. సెంట్రల్ సివిల్ సర్వీసెస్ (సి.సి ఎస్.) కండక్ట్ రూల్స్, 1964 ను ప్రాచీన రాజనీతిజ్ఞతతో, సాహిత్య విశేషాలతో ముడిపెడుతూ ఈ పుస్తకాన్ని మలిచారు. ధర్మం కార్యాన్ని నిర్దేశిస్తుంది.. కర్తవ్యం దేశాన్ని నిర్మిస్తుంది అనే నినాదంతో సాగే ఈ గ్రంథం ఉద్యోగులకు, పరిపాలకులకు మరియు సాధారణ పాఠకులకు ఒక ఉత్కృష్టమైన మార్గదర్శిగా నిలుస్తుంది. ఈ ఘనమైన పుస్తకాన్ని సమాజానికి అందించిన రచయిత శ్రీ రాకేష్ యల్లమెల్లిని సహచర అధికారులు, సాహితీప్రియులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం వందన సమర్పణతో విజయవంతంగా ముగిసింది.

# ప్రతి ఒక్క ఓటు ఒడిసి పడదాం అఖండ విజయాలను సాధిద్దాం

–టిడిపి అధ్యక్షులు రాయల సుబ్బారావు



**విస్సన్నపేట,జూన్ 10 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని ప్రతి ఒక్క కొత్త ఓటును ఒడిసి పడదామని మండల ప్రజా పరిషత్ జడ్పిటిసి గ్రామపంచాయతీ ఎన్నికలలో కూటమి పార్టీ అఖండ విజయాన్ని సాధించేందుకు సమిష్టి కృషి చేద్దామని మండల టిడిపి అధ్యక్షులు రాయల సుబ్బారావు టిడిపి మండల స్థాయి విస్తృత సమావేశంలో తెలియజేశారు. పలు గ్రామాలు పెద్దలు పాల్గొన్నారు. అనంతరం యువరత్న బాలకృష్ణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

# అయినంపూడి డ్రైన్ లోకి ట్రాక్టర్ పల్టీ..



**ఘంటసాల/అవనిగడ్డ,జూన్ 10 (వార్తాప్రభ) :** ఘంటసాల మండలం యండకుదురు పాలకేంద్రం వద్ద అయినంపూడి డ్రైయిన్లో ట్రాక్టర్ పల్టీ కొట్టింది. యండకుదురు ప్రధాన రహదారి డ్రైయిన్ వద్ద బారీగా కోతకు గురికావడంతో ప్రమాదం జరిగిందని స్థానికులు ఆక్రోశం వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ డ్రైవర్ కు స్వల్ప గాయాలయ్యాయి. ప్రమాద సమయంలో అక్కడ ఎవ్వరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. సంభందిత అధికారులు, ప్రజా ప్రతినిధులు వెంటనే స్పందించి కోతకు గురైన రోడ్డుకు మరమ్మత్తులు చేయాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# పారిశ్రామిక వేత్త సబ్బినేని బోసుకు సతీవియోగం..

- పరామర్శించిన ఎంఎల్ఏ బుద్ధప్రసాద్ సహా ప్రముఖులు.



**చల్లపల్లి/అవనిగడ్డ,జూన్ 10 (వార్తాప్రభ) :** ప్రముఖ పారిశ్రామికవేత్త సబ్బినేని బోసుకు సతీవియోగం కలిగింది. బోసు సతీమణి సబ్బినేని లలిత(65) హఠాన్మరణం పొందారు. గత కొన్ని రోజులుగా అస్వస్థతతో ఉన్న ఆమె హైదరాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. చల్లపల్లి లోని ఉప్పల వారి బజార్ లో ఉన్న స్వగృహం వద్ద లలిత మృతదేహాన్ని అవనిగడ్డ ఎంఎల్ఏ మండలి బుద్ధప్రసాద్ సహా పలువురు ప్రముఖులు సందర్శించి ఘననివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. చల్లపల్లిలో కీర్తి హాస్పిటల్ అధినేత,ప్రముఖ వైద్యులు డాక్టర్ సబ్బినేని భవానీ ప్రసాద్ కు లలిత మాతృమూర్తి.

# పడతడిక గ్రామంలో సి ఎస్ ఐ చర్చ్ నిర్మాణానికి శంకుస్థాపన.. పాల్గొన్న ఎంఎల్ఏ కృష్ణ ప్రసాద్..



**కృత్తివెన్ను,జూన్ 10 (వార్తాప్రభ) :** కృత్తివెన్ను మండలం పడతడిక గ్రామంలో సిఎస్ఐ పౌలు దేవాలయ చర్చ్ శంకుస్థాపన కార్యక్రమంలో బుధవారం పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏ మతంలోనైనా మంచిని మాత్రమే తీసుకుని ముందుకు సాగినట్లయితే సమ సమాజ స్థాపన వీలవుతుందని అన్నారు. ఏసుక్రీస్తు బోధనలు ఆయన చూపిన మార్గాన్ని ఆయన చెప్పిన వాక్యాలను విని ప్రజలందరూ ఆచరించినట్లయితే ఎలాంటి గొడవలకు తావు లేకుండా ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు కూటమి నాయకులు కార్యకర్తలు సంఘ సభ్యులు పాల్గొన్నారు....

# విఘ్నేశ్వర స్వామి దేవస్థానం తరపున రైతులకు లక్కీడ్రా...

- గెలుపొందిన రైతులకు పత్తి విత్తనాలు..



**పెనుగంచిప్రోలు, జూన్ 10 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండలంలోని ముళ్లపాడు గ్రామం లో వేంచేసి ఉన్న విఘ్నేశ్వర స్వామి దేవస్థానం తరపున బుధవారం లక్కీ డ్రా నిర్వహించారు. ఈ లక్కీ డ్రా లో గెలుపొందిన వారికి వారు కోరిన పత్తి విత్తనాలు పంపిణీ చేయడం జరుగుతుందని నిర్వాహకులు తెలియజేశారు. ఈ లక్కీ డ్రా లో భాగంగా మొదటి బహుమతి పొందిన పగడాల రోహిణి బాబుకు మూడు ప్యాకెట్ల పత్తి విత్తనాలు, రెండవ బహుమతిగా నిమ్మగడ్డ రాంబాబుకు రెండు ప్యాకెట్ల పత్తి విత్తనాలు. మూడో బహుమతి గా గూడపాటి చెన్నకేశవులు ఒక ప్యాకెట్ పత్తి విత్తనాలు గెలుపొందడం జరిగిందని. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా రైతులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో దేవాలయం తరఫున లక్కి డ్రా నిర్వహించడం జరిగిందని. భవిష్యత్తులో దేవాలయం తరఫున ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని నిర్వహకులు తెలియజేశారు.

# క్రైస్తవుల భద్రతకు చర్యలు తీసుకోవాలి - యుసిపిఐసి వినతి




**విజయవాడ,జూన్ 10 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో క్రైస్తవులపై జరుగుతున్న దాడులు, వేధింపులు, ప్రార్థనా మందిరాలపై చోటుచేసుకుంటున్న ఘటనల పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ యునైటెడ్ క్రిస్టియన్ ప్రొటెక్షన్ ఇండియా కౌన్సిల్ ప్రతినిధులు అదనపు డీజీపీ (లా అండ్ ఆర్డర్) ఎన్. మధుసూదన్ రెడ్డి కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో క్రైస్తవులపై జరుగుతున్న దాడులు, ప్రార్థనా సమావేశాలకు ఆటంకాలు కల్పించడం, మత స్వేచ్ఛకు భంగం కలిగించే సంఘటనలను వారి దృష్టికి తీసుకెళ్లారు. క్రైస్తవుల రాజ్యాంగబద్ధ హక్కులను పరిరక్షించేందుకు దాడులకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రార్థనా మందిరాలు క్రైస్తవ కుటుంబాలకు తగిన భద్రత కల్పించాలని వినతిపత్రంలో కోరారు. రాష్ట్రవ్యాప్తంగా శాంతి, సామరస్యం మత స్వేచ్ఛను కాపాడేందుకు పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. క్రైస్తవ సమాజ భద్రత, గౌరవం, రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కోసం తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని ప్రతినిధులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ దండాల దేవశాయం, మాజీ డీఐజీ సిహెచ్ రమేష్, కాలేబు, దేవరాజు, లీగల్ సెల్ అధ్యక్షుడు హైకోర్టు అడ్వకేట్ ఒగ్గు గవాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188